# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి...

తెలుగు దినపత్రిక

సంపుటి : 6 | సంచిక : 185 | పేజీలు : 8 | వెల : రూ.2/- శుక్రవారం 31 జులై 2026 | వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## వందేమాతరం గీతానికి పార్లమెంట్ ఆమోదం

**- లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లు**



**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూలై 30:** వందేమాతరం గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించే బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభలో ఆమోదం పొందిన బిల్లుకు లోక్‌సభ కూడా తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలో ఇది చట్ట రూపం దాల్చనుంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేడు మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. జాతీయ గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించేలా నేషనల్ ఆనర్ యాక్ట్-1971 చట్టంలో మార్పుల కోసం మిగతా2లో...

## హిందుత్వ అంటే మన జీవనవిధానం

**మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్య**



**విజయవాడ,మన జనప్రగతి జూలై 30:**హిందుత్వం అంటే మతం కాదని.. జీవన విధానమని భారతదేశ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. దేశభక్తి సమాజ ఐక్యత లోపిస్తే దేశం వెనకపడుతుందని పేర్కొన్నారు. గురువారం కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో 'కర్మవీరులారా కదిలి రండి' గీతం ఆవిష్కరణ, విద్యార్థులతో మాటామంతిలో పాల్గొని మిగతా2లో...



## సిదిరితో జగన్ ములాఖత్ రద్దు

**సాయంత్రం 5 తరవాత జైలు వద్దకు జగన్**

**నిబంధనల మేరకు ములాఖత్ కుదరదని తేల్చిన సిబ్బంది**

**శ్రీకాకుళం,మన జనప్రగతి జూలై 30:** వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుతో వైఎస్ జగన్ ములాఖత్‌కు జైలు అధికారులు అనుమతి నిరాకరించారు. నిర్ణయించిన సమయం ముగిసిన తర్వాత జైలు వద్దకు చేరుకోవడంతో, జైలు నిబంధనల ప్రకారం అధికారులు అనుమతి ఇవ్వలేదు. సాయంత్రం 5 గంటల తర్వాత సీదిరి అప్పలరాజును కలిసేందుకు వైసీపీ నేతలు అనుమతి మిగతా2లో...

## రాజధాని ఎక్కడో చెప్పకుండా పంపించేశారు

**● ఆ కసితోనే రాష్ట్ర అభివృద్ధికి పూనుకున్నాం ● ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్**

**● ఆదోనిలో చిన్నారుల కోర్కె నెరవేర్చిన మంత్రి**



**కర్నూలు,మన జనప్రగతి జూలై 30:** రాష్ట్ర విభజన సమయంలో రాజధాని ఎక్కడో చెప్పకుండా మనల్ని గెంటేశారని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆ కసితోనే రాష్ట్రంలో అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. గురువారం కర్నూలులో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయని అంటే అందులో ఆ శాఖ మంత్రి టీజీ భరత్ కృషి ఎంతో ఉందని తెలిపారు. ఓ పట్టుదలతో తామంతా పనిచేస్తున్నామని అన్నారు. రిలయన్స్, ఫార్మాతోపాటు ఇతర పరిశ్రమలు కర్నూలు జిల్లాకు వస్తున్నాయని ఆయన వివరించారు. పట్టుదలతోపాటు క్రమశిక్షణతో పనిచేయాలని ఈ సందర్భంగా యువతకు మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ మిగతా2లో...



## పవన్‌తో మంత్రి నిమ్మల భేటీ

**ఎల్‌నినోపై ఇరు నేతల చర్చ**

**ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలన్న పవన్**

**అమరావతి,మన జనప్రగతి జూలై 30:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం భేటీ అయ్యారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై చర్చించారు. సూపర్ ఎల్‌నినో, తద్వారా రాష్ట్రంలో నెలకొన్న సాగు నీటి సంక్షోభంపై రైతుల్లో అవగాహన కల్పించాలని పవన్ సూచించారు. రైతులతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహించి పరిస్థితులను వివరించాలన్నారు. సంక్షోభ నివారణకు ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణపై దృష్టి సారించాలని మిగతా2లో...

## మహిళా ఎస్సై పట్ల వైకాపా నేతల తీరు దారుణం

**జగన్ కాన్వాయ్ కోసం ఇంత హంగామా చేయడమా..?**

**మండిపడ్డ మంత్రి పార్థసారథి**



**అమరావతి,మన జనప్రగతి జూలై 30:** శ్రీకాకుళంలో మహిళా ఎస్సై పట్ల వైకాపా నేతల తీరును మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా ఖండించారు. వైకాపా నేతలు పోలీసులపై దాడి చేసే స్థాయికి వచ్చారన్నారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి కుటుంబసభ్యులను జగన్ పరామర్శించాల్సింది పోయి.. ఎవరి కోసం వెళ్లారని ప్రశ్నించారు. జగన్ వెళ్లే మార్గంలోనే భోగాపురంలో ప్రధాని మోదీ పర్యటన ఉంది. ప్రధానికి భద్రత కల్పించే దారిలో ఆందోళనలు చేయకూడదు. భద్రతా కారణాల రీత్యా జగన్ పర్యటనలో ధర్నాలు, ర్యాలీలు, సభలకు అనుమతి లేదు. భయపెట్టి అధికారంలోకి వచ్చేందుకు జగన్ మిగతా2లో...

## పరామర్శ పేరుతో గొడ్డలి పార్టీ డ్రామాలు


- బలప్రద్శన కోసమే జగన్ పర్యటన
- మహిళా ఎస్ఐపై అనుచిత ప్రవర్తన దారుణం
- జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత



2లో

## నిందితులను కాపాడేందుకే జగన్ పరామర్శ యాత్రలు

**- మంత్రి అచ్చెన్నాయుడు**



**అమరావతి,మన జనప్రగతి జూలై 30:** పరామర్శ పేరుతో రాజకీయ డ్రామాలు, బలప్రదర్శనలు చేయడం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయ శైలిగా మారిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు.నేరారోపణలు

మిగతా2లో...

## పెనుకొండలో రూ.12 కోట్లతో ఐటీఐ కళాశాల

**- రూ.36 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి: మంత్రి సవిత**




**పెనుకొండ,మన జనప్రగతి జూలై 30:** పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి సాధ్యమవుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు.శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో కియా సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య రూ.12 కోట్లతో ఐటీఐ కళాశాల నిర్మాణానికి ఎంవోయూ కుదిరిందని మంత్రి తెలిపారు. రెండు ఎకరాల్లో నిర్మించనున్న ఈ కళాశాల వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి వస్తుందని, త్వరలో భూమిపూజ నిర్వహిస్తామని చెప్పారు. మిగతా2లో...

## ఉత్తరాంధ్రకు మకుటాయమానం.. భోగాపురం విమానాశ్రయం

**ఆంధ్రుల సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రూపుదిద్దుకున్న టెర్మినల్**

**గ్లోబల్ ఇమేజ్‌కి చిరునామా భోగాపురం ఎయిర్‌పోర్ట్: మంత్రి కందుల దుర్గేష్**




**భోగాపురం,మన జనప్రగతి జూలై 30:** ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ప్రాంత రాజకీయ, ఆర్థిక, పర్యాటక వృద్ధికి ప్రధాన చిరునామాగా మారనుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఆగస్టు 1న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరగనున్న "అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం" ప్రారంభోత్సవ ఏర్పాట్లను బుధవారం ఆయన సహచర మంత్రులతో, ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎయిర్‌పోర్ట్ లోపల ఏర్పాటు చేసిన సాంస్కృతిక కట్టడాలు, కళాకృతులను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించగా సంబంధిత వివరాలను సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జున రావు వివరించారు. అనంతరం టెర్మినల్ భవనంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం ప్రస్ఫుటించేలా చేసిన ఏర్పాట్లను మంత్రి దుర్గేష్ కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..అభివృద్ధికి రెక్కలు వచ్చినట్లుగా, ఉత్తరాంధ్రకు గ్లోబల్ లుక్ వచ్చేలా దర్శనమిస్తున్న ఈ ఎయిర్‌పోర్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన బొబ్బిలి వీణలు, కూచిపూడి నృత్య భంగిమలు, ఏటికొప్పాక బొమ్మలు, మిగతా2లో...

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
31- 07 - 2026

# సిదిరితో జగన్ ములాఖత్ రద్దు

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. ఈ విషయంపై జైలర్.. ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరపగా, జైలు నిబంధనల ప్రకారమే వ్యవహరించాలని అధికారులు స్పష్టం చేశారు. సాయంత్రం 5 గంటలలోపే ములాఖత్‌కు అనుమతి ఉంటుందని తెలిపారు. దీంతో జగన్ అప్పలరాజు ములాఖత్‌కు అనుమతి లభించలేదు. ఇకచేసేది లేక జైలు వద్ద అప్పలరాజు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. అంతకుముందు విశ్వాఖ చేరుకున్న జగన్ అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీకాకుళం చేరుకున్నారు. ప్రస్తుతం అంపోలు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును ఆయన జైలులో ములాఖత్ ద్వారా పరామర్శించాలనుకున్నారు. ఎన్నికల అనంతరం జగన్ శ్రీకాకుళం జిల్లాకు రావడం ఇదే తొలిసారి కావడంతో వైసీపీ శ్రేణులు ఈ పర్యటనకు ప్రాధాన్యం ఇచ్చాయి. సీదిరి అప్పలరాజు కుమారుడు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటనలో, కుమారుడిని కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై పోలీసులు అప్పలరాజును అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన శ్రీకాకుళం జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో జగన్ ఆయనను పరామర్శించడానికి ఇక్కడికి చేరుకున్నారు. భోగాపురం, పూసపాటిరేగ, పైడి భీమవరం, రణస్థలం, ఎచ్చెర్ల మీదుగా అంపోలు జిల్లా జైలుకు చేరుకుని మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు అప్పలరాజుతో ములాఖత్ నిర్వహించాలనుకున్నారు. అయితే, వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించారు పోలీసులు.. జైలు వద్ద ములాఖత్‌కు మాత్రమే పోలీసులు అనుమతి ఇచ్చారు. ర్యాలీలు, భారీ జనసమీకరణకు అనుమతి లేదని శ్రీకాకుళం పోలీసులు స్పష్టం చేశారు. గతంలో క్రౌడ్ గ్యాదరింగ్‌ల సమయంలో చోటుచేసుకున్న ఘటనలు, ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన, శాంతిభద్రతల అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు..అయినా జగన్ సమయానికి అక్కడికి చేరుకోలేక పోయారు.

# రాజధాని ఎక్కడో చెప్పకుండా పంపించేశారు

(మొదటి పేజీ తరువాయి)

మూడు నెలల్లో (90 రోజుల్లో) వస్తుందని ప్రకటించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో తాను చేపట్టిన యువగళం పాదయాత్రలో తనను పత్తికొండలో పోలీసుల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేశారని.. కానీ ప్రజలు, కార్యకర్తలు అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు.యువగళంలో ఇచ్చిన మాట ప్రకారం.. 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని భారీగా పరిశ్రమలు తీసుకొస్తున్నామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సోలార్ ప్రాజెక్టులు వస్తుంటే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వైసీపీ నేతల తీరుపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యూనిట్‌పై రూ.13 పైసలు తగ్గించామన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్‌ను మొదటి స్థానంలో ఉంచాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఇదిలావుంటే ఇచ్చిన మాట ప్రకారం ఆదోని చిన్నారుల కోరికను మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. చిన్నారులు సహస్ర ఆద్య, జయ స్కందను కలిసిన మంత్రి వారితో ఫొటో దిగారు. దీంతో చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. 'లోకేశ్ సర్ మిమ్మల్ని కలవాలి, మీతో ఫొటో దిగాలని ఉంది' అంటూ ఆదోని చిన్నారుల వీడియో సోషల్ మీడియాలో తెగ హల్‌చల్ చేసింది. వెంటనే ఈ వీడియోపై స్పందించిన మంత్రి.. 'నేను కూడా మిమ్మల్ని కలవాలనుకుంటున్నాను' అంటూ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అంతే కాకుండా చిన్నారుల వీడియోను రీ పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఆదోని పర్యటనలో ఉన్న మంత్రి లోకేశ్.. చెప్పిన మాట ప్రకారం చిన్నారులను కలిశారు. వారితో కలిసి ఫొటో దిగారు. దీంతో ఇద్దరు చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. తమ అభిమాన నాయకుడితో ఫొటో దిగడం పట్ల చిన్నారులు హర్షం వ్యక్తం చేశారు.

# పరామర్శ పేరుతో గొడ్డలి పార్టీ డ్రామాలు

**అమరావతి,మన జనప్రగతి జూలై 30:**మాజీ మంత్రి సిదిరి అప్పలరాజుకు పరామర్శ పేరుతో గొడ్డలి పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఏపీ హోంమంత్రి అనిత మండిపడ్డారు. గురువారం రాజధాని అమరావతిలో ఆమె మాట్లాడుతూ.. పరామర్శ పేరుతో గొడ్డలి పార్టీ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. జైలు నిబంధనలు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌రెడ్డికి తెలుసునని పేర్కొన్నారు. కానీ కావాలనే ములాఖత్ సమయం పూర్తయ్యాక జైలు వద్దకు ఆయన వెళ్లారని ఆరోపించారు. శ్రీకాకుళంలో మహిళా ఎస్సైపై వైకాపా నేతల దాడిని మహిళా లోకం ఖండించాలని రాష్ట్ర హోంమంత్రి అనిత అన్నారు. విధుల్లో ఉన్న మహిళా ఎస్సైపై జుగుప్సాకరంగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల పట్ల గొడ్డలి పార్టీ నేతల తీరు మారాలన్నారు. వైకాపా నేత సీదిరి అప్పలరాజుతో ములాఖత్‌కు సమయానికి వెళ్లకుండా జగన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సీదిరి అప్పలరాజును కలవాలనుకుంటే ములాఖత్ సమయానికే జగన్ వెళ్లాలి. సమయానికి వెళ్లకుండా రాజకీయాలు చేస్తున్నారు. నిజానికి అప్పలరాజును కలవాలన్న ఆలోచన జగన్‌కు లేదు. ములాఖత్‌కు మధ్యాహ్నం 2-3 గంటల మధ్య అధికారులు సమయం ఇచ్చారు. సాయంత్రం 5 తర్వాత జగన్ వెళ్తే అర్థమేంటి? కేవలం బలప్రదర్శన ఆలోచనే ఆయనకు ఉంది. మహిళా ఎస్సై పట్ల సొంత పార్టీ నేతలు ప్రవర్తించిన తీరుకు జగన్ క్షమాపణ చెప్పాలని అనిత డిమాండ్ చేశారు. విశాఖపట్నం నుంచి శ్రీకాకుళానికి బల ప్రదర్శన చేసుకుంటూ వైసీపీ అధినేత వెళ్లారని వివరించారు. అయితే జగన్ పర్యటనలో పోలీసులు ఎవరినీ ఇబ్బంది పెట్టలేదని గుర్తు చేశారు. మహిళా ఎస్ఐ పట్ల వైసీపీ నేతలు దురుసుగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎస్ఐపై దురుసుగా ప్రవర్తించినవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అప్పలరాజు కుమారుడు తప్పు చేసినందుకే కేసు పెట్టారని హోం మంత్రి అనిత గుర్తు చేశారు. ఆసుపత్రిలో ఉన్న తన చెల్లిని పరామర్శించడానికి సమయం ఉండదు కానీ.. హిట్ అండ్ రన్ కేసును తారుమారు చేసేందుకు ప్రయత్నించిన మాజీ మంత్రిని పరామర్శించడానికి మాత్రం సమయం ఉంటుందని ఎద్దేవా చేశారు. వక్ర బుద్ధి.. డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కోసమే వైఎస్ జగన్ ఇదంతాచేశారని వ్యంగ్యంగా హోం మంత్రి అనిత అన్నారు

# ఉత్తరాంధ్రకు మకుటాయమానం.. భోగాపురం విమానాశ్రయం

(మొదటి పేజీ తరువాయి)

తోలుబొమ్మలాట చిత్రాలు, కలంకారీ పెయింటింగ్స్ ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవానికి అద్దంపట్టేలా ఉంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రత్యేకించి శ్రీశైలం, తిరుమల, లేపాక్షి నంది వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, మన్యం అందాలను చాటిచెప్పే డిజిటల్ స్క్రీన్‌లు, వాల్ పెయింటింగ్స్‌తో ఆంధ్రా వైభవం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా ఉందని అభినందించారు. 'ఫ్లైయింగ్ ఫిష్' ఆకారంలో రూపొందించిన టెర్మినల్ డిజైన్, విద్యుద్దీపాలంకరణతో అత్యంత సుందరంగా ఉందన్నారు. అంతేగాక ఎయిర్‌పోర్టులోని ఏరో బ్రిడ్జ్, ఏరో ట్రాఫిక్ కంట్రోల్ టవర్, రన్‌వే, టాక్సీవేలు, ఏప్రాన్ ప్రాంతాలు, అప్రోచ్ రోడ్లను మంత్రి దుర్గేష్ నిశితంగా పరిశీలించారు. హైస్పీడ్ సెక్యూరిటీ స్కానింగ్, ఫాస్ట్ డిజిటల్ చెక్-ఇన్, సెల్ఫ్ బ్యాగేజ్ డ్రాప్ ఇ-గేట్స్, విశాలమైన పార్కింగ్ స్థలాలు, ఎస్క లేటర్లు, ఎలివేటర్లు వంటి ఆధునిక వసతులు ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి అనుభూతిని అందిస్తాయని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ నమూనాను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

విశాఖ రైల్వే జోన్‌తో పాటు భోగాపురం ఎయిర్‌పోర్టు ద్వారా కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధికి పెద్దపీట వేసిందని మంత్రి తెలిపారు. ఈ విమానాశ్రయం వల్ల ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు తరలివస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.పర్యాటకం, విమానయాన, పారిశ్రామిక రంగాలలో విపరీతమైన అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర భవిష్యత్తును మార్చే గేమ్ చేంజర్ ఈ ఎయిర్ పోర్ట్ అని చెబుతూ.. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో ఇది కీలక భూమిక పోషిస్తూ, ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ ఇమేజ్ తీసుకొస్తుందని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.ఈ చారిత్రాత్మక ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని.. అందుకు అనుగుణం గానే ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాని పర్యటన సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న 'థింసా' నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని వెల్లడించారు. ఆగస్టు 1న జరగనున్న ఈ చారిత్రాత్మక ఘట్టంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

# గణేశుడు విగ్రహాల గరిష్ట ఎత్తు 16 అడుగులకు పరిమితం

## తయారీదారులను ఆదేశించిన నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్

**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 30:**గణేశుడు విగ్రహాల గరిష్ట ఎత్తు 16 అడుగులకు పరిమితం చేయాలని తయారీదారులను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆదేశించారు. వినాయక చవితి సమీపిస్తుంది. ఈ నేపథ్యంలో విగ్రహాల తయారీ దశ నుంచే భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని వారికి స్పష్టం చేశారు. గణెశిశ్ ఉత్సవాలపై హైదరాబాద్ పోలీసులు ముందస్తు సన్నాహాలు చేస్తున్నారు. అందుకోసం గురువారం నగర సీపీ వీసీ సజ్జనర్ అధ్యక్షతన విగ్రహ తయారీదారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రశాంతంగా, సురక్షితంగా, పర్యావరణహితంగా ఉత్సవాలు నిర్వహించడమే లక్ష్యమని ఈ సందర్భంగా వారికి సీపీ స్పష్టం చేశారు. గతేడాది హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 23 వేల గణెశిశ్ విగ్రహాలను ప్రతిష్టించినట్లు వివరించారు. విగ్రహాల రవాణా సమయంలో గతేడాది నాలుగు ప్రమాదాలు జరిగాయని నగర సీపీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో జాగ్రత్తలు తప్పని సరి అని వారికి సూచించారు. మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని తయారీదారులను కోరారు. చిన్న విగ్రహాల ప్రతిష్టాపనపై భక్తులకు అవగాహన కల్పించాలని వివరించారు. విగ్రహాల తయారీ కేంద్రాల్లో సేఫ్టీ, సురక్షితమైన విద్యుత్ వైరింగ్ నిబంధనను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. దూల్‌పేట్, జల్‌పల్లి, మైలార్‌దేవ్‌పల్లి నుంచి విగ్రహాల రవాణాకు ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. రద్దీ సమయాల్లో భారీ విగ్రహాల రవాణాను నివారించాలని ఆదేశించారు. రవాణాకు ముందు స్థానిక ట్రాఫిక్ పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. విగ్రహాల బుకింగ్, రవాణా సమయం, మార్గాల వివరాలు ముందుగానే పోలీసులకు ఇవ్వాలని తయారీదారులను ఆదేశించారు. భారీ విగ్రహాల రవాణాలో విద్యుత్ తీగలు, ఫ్లై ఓవర్లు, మెట్రో మార్గాలకు ఆటంకం కలగకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని



ఆదేశించారు. లోడింగ్, అన్‌లోడింగ్‌కు ఉప యోగించే క్రేన్లు, వాహనాలు సర్టి÷డ్ అయి ఉండాలని వారికి స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వినాయకుని విగ్రహాల తయారీదారులను నగర సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.

# వందేమాతరం గీతానికి పార్లమెంట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చిన విషయం తెలిసిందే. రాజ్యాంగం, జాతీయ జెండా, జాతీయ గీతాన్ని అవమానించిన వారికి ప్రస్తుతం గరిష్ఠంగా మూడేళ్ల వరకూ జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. ఇకపై జాతీయ గేయాన్ని అవమానించిన వారికి కూడా ఇదే శిక్ష పడేలా చట్టంలో మార్పులు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపిన ఈ గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో కేంద్రం ఈ గేయానికి మరిన్ని రక్షణలు కల్పిస్తూ తాజా బిల్లును తీసుకొచ్చింది. బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875లో ఈ గేయాన్ని రచించారు. ఆనంద్‌మఠ్ నవలలో భాగంగా తొలిసారి 1882లో ఈ గేయం ప్రచురితమైంది. ఇక ప్రభుత్వ కార్యక్రమాల్లో జాతీయ గేయం ఆలాపనకు సంబంధించి కేంద్రం ఇటీవల రాష్ట్రాలకు నూతన మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. రాజ్యసభలో ఈ బిల్లును జులై 24న ప్రవేశపెట్టగా జులై 29న ఆమోదం లభించింది. నేడు లోక్‌సభ కూడా బిల్లుకు ఆమోదం తెలిపింది. నీట్ పేపర్ లీక్ వ్యతిరేకంగా ప్రతిపక్షాల నిరసనల నడుమ రెండు సభల్లోనూ బిల్లుకు ఆమోదం లభించింది.

# హిందుత్వ అంటే మన జీవనవిధానం

(మొదటి పేజీ తరువాయి)

వెంకయ్యనాయుడు ప్రసంగించారు. మంచి గీతాలు వినాలని, తద్వారా స్ఫూర్తిని పొందాలని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. వందేమాతరం గీతం మనందరికీ సమాధానమని తెలిపారు. అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని సూచించారు. శక్తివంతమైన భారత్ కావాలంటే యువతి, యువకుల పాత్రే కీలకమని ఉద్ఘాటించారు. మొబైల్ ఫోన్, యూట్యూబ్‌లపై యువత ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని చెప్పుకొచ్చారు. యువత మంచి గురువును ఎంచుకోవాలని, విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను ఎక్కువగా చదవాలని సూచించారు. యువత తమ భవిష్యత్తును తామే నిర్దేశించుకునే స్థాయికి ఎదగాలని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# పవన్‌తో మంత్రి నిమ్మల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఏలేరు ప్రాజెక్టు నుంచి 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినందుకు నిమ్మలకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.నీటి విడుదలతో పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట రైతులకు సాగునీటి సమస్యకు ఊరట లభించిందని పవన్ అన్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంపై గ్రామస్థాయిలో ప్రచారం చేపట్టాలని సూచించారు. ప్రతి రైతు పీఎం ఫసల్ బీమా యోజనలో చేరేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం ప్రతి నీటి బొట్టు విలువైనదే అని... నీటి వృథాను అరికట్టాలని చెప్పారు. కాలువల్లో పూడిక తొలగింపు, నీటి గట్టుల లీకేజీల నివారణపై దృష్టి సారించాలన్నారు. కాకినాడ జిల్లా, పిఠాపురంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా భుజం శస్త్రచికిత్స చేయించుకున్న పవన్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు పరామర్శించారు. త్వరగా కోలుకుని ప్రజాసేవలో మరింత చురుగ్గా పాల్గొనాలని నిమ్మల ఆకాంక్షించారు.

# మహిళా ఎస్సై పట్ల వైకాపా నేతల తీరు దారుణం

(మొదటి పేజీ తరువాయి)

యత్నిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు తావులేదు. రెండేళ్లుగా ఆయన పర్యటనలను చూస్తున్నాం. భయానక వాతావరణం కల్పించడమే జగన్ లక్ష్యం. ప్రధాని మోదీ పర్యటనను పక్కదారి పట్టించడమే ఆయన ఉద్దేశం. విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం హైవేపై 120 కి.మీ. దూరం వెళ్లేందుకు 6 గంటలు అవసరమా అని పార్థసారథి ప్రశ్నించారు. మహిళలంటే వైకాపా నేతలకు ఎప్పుడూ గౌరవం లేదని మంత్రి సంధ్యారాణి అన్నారు. ఎవరైనా బాధితులను పరామర్శిస్తారని.. జగన్ మాత్రం నిందితుల వద్దకు వెళ్లారని విమర్శించారు. జగన్ ఎప్పుడూ నేరగాళ్లనే సమర్థిస్తారన్నారు.పోలీసులు, కోర్టులను వైకాపా నేతలు ఎప్పుడూ పట్టించుకోలేదని ఆమె విమర్శించారు.

# పెనుకొండలో రూ.12 కోట్లతో ఐటీఐ కళాశాల

(మొదటి పేజీ తరువాయి)

పెనుకొండ నియోజకవర్గంలో కియా, బెల్ సంస్థల సీఎస్‌ఆర్ నిధులతో రూ.36 కోట్ల విలువైన అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రి భవనాలు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, రోడ్లు, సీసీ డ్రైనేజీల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ కృషితో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని, దీంతో ఉపాధి, పెట్టుబడులు, గ్రామీణ అభివృద్ధికి ఊతం లభిస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు.

# నిందితులను కాపాడేందుకే జగన్ పరామర్శ యాత్రలు

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కొంటున్న వారిని పరామర్శిస్తూ వైసీపీ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీలు నిర్వహించడం ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య అని అన్నారు. శ్రీకాకుళంలో మహిళా పోలీసుల పట్ల వైసీపీ నాయకులు ప్రవర్తించిన తీరు ఖండనీయమని, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడులు చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు.మాజీ మంత్రిని నిజంగా పరామర్శించాలనే ఉద్దేశం ఉంటే జైలు నిబంధనలకు అనుగుణంగా ములాఖత్ చేయాల్సిందని, కావాలనే ఆలస్యంగా వెళ్లి దానిని రాజకీయంగా మలచుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ సమయంలో పరామర్శ యాత్ర పేరుతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగించారని విమర్శించారు.రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దానయ్య కుటుంబాన్ని పరామర్శించకుండా నిందితుల పక్షాన నిలవడం సరైందా అని ప్రశ్నించిన మంత్రి, బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచిందని తెలిపారు. బాధితుల కంటే నిందితులకే ప్రాధాన్యం ఇచ్చే రాజకీయాలకు ప్రజలు తగిన సమాధానం చెబుతారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

# శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం

**కర్నూలు,మన జనప్రగతి జూలై 30:** కృష్ణా నది ఎగువ పరివాహ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల నుంచి 79,403 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం ప్రాజెక్టుకు చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం గురువారం ఉదయం 6 గంటలకు 824.80 అడుగులు.. నీటి నిల్వ 44.6090 టీఎంసీలుగా నమోదయింది. శ్రీశైలం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించలేదు. వరద ఉధృతితో జూరాల జలాశయం కళకళలాడుతోంది. కర్ణాటకలోని ఆలమట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి మూడు రోజులుగా దిగువకు కృష్ణా జలాలు విడుదల చేస్తుండటంతో జూరాలలో క్రమేపీ మట్టం పెరుగుతోంది. జూరాల ఇన్‌ఎ÷-లో గురువారం ఉదయం 80వేల క్యూసెక్కులుగా నమోదైంది. జలవిద్యుత్ ఉత్పత్తితో 47వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా.. 10 గేట్లు ఎత్తి శ్రీశైలానికి నీరు విడుదల చేశారు.

మన జనప్రగతి

31- 07 - 2026

# చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి



**పత్తికొండ మన జనప్రగతి జూలై 30:–** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పత్తికొండ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ అన్నారు. గురువారం హోసూర్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకుసుమారు రూ.1,600 కోట్లతో డ్రిప్ ఇరిగేషన్, సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం అన్నారు. అయితే 2019లో ప్రభుత్వం మారడంతో అప్పటివరకు ప్రారంభించిన అభివృద్ధి పనులు నిలిచిపోయాయన్నారు. మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. పరిశ్రమలు వస్తున్నాయి, పెట్టుబడులు పెరుగుతున్నాయి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయన్నారు. ఇటీవలే స్వర్ణగిరిలో గోల్డ్ ప్లాంట్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఆ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా దాదాపు 800 మందికి ఉపాధి లభించిందన్నారు. అదే విధంగా హోసూరు ప్రాంతంలో 2,000 ఎకరాల్లో 400 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయన్నారు. అదే విధంగా టమాటా ప్రాసెసింగ్ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. దీని ద్వారా యువతకు ఉపాధి కల్పించడంతో పాటు టమాటా రైతులకు గిట్టుబాటు ధరలు, మెరుగైన మార్కెట్ అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేసిన తొలి శ్వేతపత్రం గంజాయి నిర్మూలనపైనే ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా గంజాయి సాగు జరగకుండా, మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టి యువత భవిష్యత్తును కాపాడాలనే సంకల్పంతో ఆ నిర్ణయం తీసుకున్నాం అన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడం, కొత్త పరిశ్రమలను తీసుకురావడం మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ప్రతి ఇంట్లో పేదరికం లేకుండా ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నాం అన్నారు.

# మహిళల అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు




**ఎమ్మిగనూరు మన జనప్రగతి జూలై 30:–**అమాయకులైన మహిళలకు మాయమాటలు చెప్పి, వారిని అక్రమ మార్గాల్లో తరలించి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మిగనూరు జెసి జె కోర్టు జడ్జి పి.హేమ అన్నారు. గురువారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం నందవరం గ్రామంలో జాతీయ మహిళల అక్రమ రవాణా నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మహిళలను మాయమాటలు చెప్పి వారిని అక్రమంగా ఇతర దేశాలకు తీసుకెళ్లి విక్రయించడం, వారితో తప్పుడు పనులు చేయించడం లాంటి పనులు చేస్తే అలాంటి వారికి కఠిన శిక్షలు ఉంటాయన్నారు. అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో మహిళలు అన్ని విషయాలపై అవగాహనలు కలిగి ఉండాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు ప్రజల దృష్టికి వేస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించి వారిని కాపాడాలని కోరారు. అలాగే ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు ఎక్కువ ఉన్నాయని వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హోసూరులో సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టును ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

**- కార్యక్రమంలో పాల్గొన్న వాల్మీకి/బోయ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కప్పట్రాల్ల బొజ్జమ్మ**



**దేవనకొండ మన జనప్రగతి జూలై 30:–**కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలోని హోసూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టును రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి/బోయ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కప్పట్రాల్ల బొజ్జమ్మ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది గుడిసె కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కప్పట్రాల్ల బొజ్జమ్మ మాట్లాడుతూ, మంత్రి నారా లోకేష్ కృషితో ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన రంగానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. హోసూరులో ఏర్పాటు చేసిన సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా పరిశుభ్రమైన విద్యుత్ ఉత్పత్తి పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కీలకంగా మారుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామిక ప్రగతికి దోహదపడుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలందరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సోలార్ సంస్థ ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్‌ను కలిసిన చక్రాల మాజీ సర్పంచ్ పూరి శ్రీరాములు

**- పత్తికొండ నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చ**



**పత్తికొండ మన జనప్రగతి జూలై 29:–**పత్తికొండ నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ చేపడుతున్న కార్యక్రమాలపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో చక్రాల గ్రామ మాజీ సర్పంచ్ పూరి శ్రీరాములు చర్చించారు. తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి కార్యాలయంలో మంగళవారం (జూలై 28) వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పూరి శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పత్తికొండ నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, ప్రస్తుత రాజకీయ పరిణామాలు, గ్రామస్థాయిలో ప్రజా సమస్యలపై వివరించినట్లు తెలిపారు. అలాగే చక్రాల గ్రామంలో అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని ముందుకు సాగుతున్న తీరును, ప్రజలతో తనకున్న అనుబంధాన్ని జగన్‌మోహన్‌రెడ్డికి వివరించినట్లు పేర్కొన్నారు. ఈ భేటీ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతంపై పలు అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

# మాదాసి, మాదారి కురవలను ఎస్సీ జాబితాలో చేర్చాలి

**● విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం ● మంత్రివర్గంతో చర్చించి న్యాయం చేస్తామని మంత్రి హామీ**





**పత్తికొండ మన జనప్రగతి జూలై 30:–**రాష్ట్రంలో మాదాసి, మాదారి కురవలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నందున వారిని ఎస్సీ జాబితాలో చేర్చి తగిన న్యాయం చేయాలని మాదాసి, మాదారి కురవ ఎస్సీ సంక్షేమ సంఘం పత్తికొండ నియోజకవర్గ అధ్యక్షుడు కె.పీ. బ్రహ్మయ్య కోరారు. పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో సోలార్ కంపెనీ భూమిపూజ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను గురువారం మాదాసి, మాదారి కురవ నాయకులు కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కురవల ఆచార సంప్రదాయాలకు సంబంధించిన గొర్రెపిల్ల, కమ్మడి, కర తదితర వస్తువులను మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా కె.పీ. బ్రహ్మయ్య మాట్లాడుతూ మాదాసి, మాదారి కురవలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, ముఖ్యంగా విద్యార్థులు తగిన విద్యా, సంక్షేమ ప్రయోజనాలు పొందలేకపోతున్నారని తెలిపారు. తమ సామాజిక వర్గాన్ని ఎస్సీ జాబితాలో చేర్చి ప్రభుత్వ పరంగా అవసరమైన రాయితీలు, అవకాశాలు కల్పించాలని కోరారు. వినతిపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ ఈ అంశాన్ని రాష్ట్ర మంత్రివర్గంతో చర్చించి, మాదాసి, మాదారి కురవలకు న్యాయం జరిగేలా తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. మంత్రిని కలిసేందుకు అవకాశం కల్పించిన పత్తికొండ ఎమ్మెల్యే కేఈ. శ్యామ్‌కుమార్‌కు సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మైలార్, రాఘవేంద్రరావు, తుగ్గలి మండల అధ్యక్షుడు ధనుంజయ, కృష్ణగిరి మండల అధ్యక్షుడు లచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ, స్కూల్ ఆయాలు, పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి:ఏఐటీయూసీ

**పత్తికొండలో లేబర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్**

**కార్మికులకు వేతనాల పెంపుతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి**






**పత్తికొండ, మన జనప్రగతి, జూలై 30:–**అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, స్కూల్ ఆయాలు, గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ పత్తికొండ తాలూకా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు కార్మికుల సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు జి. నెట్టికంటయ్య, కార్యదర్శి హెచ్. రంగన్న మాట్లాడుతూ పత్తికొండ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్నప్పటికీ లేబర్ కార్యాలయం లేకపోవడం కార్మికులకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. పత్తికొండలోనే లేబర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు పనిభారానికి అనుగుణంగా నెల వేతనాన్ని రూ.36 వేలకు పెంచడంతో పాటు గ్రాట్యుటీ వర్తింపజేసి సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ ఆయాలకు అధికారిక గుర్తింపు కార్డులు అందజేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి నెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లిస్తూ వారి జీతాలను రూ.18 వేలకు పెంచాలని కోరారు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల వేతనాలను రూ.36 వేలకు పెంచి, హెల్త్ అలవెన్సులు పునరుద్ధరించాలని, గ్లౌజులు, మాస్కులు, బూట్లు వంటి రక్షణ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలోని ఆటో, హమాలీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. పత్తికొండ పడమటి ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఐటీ సైడ్ సెంటర్లు ఏర్పాటు చేసి స్థానిక కార్మికులు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు మంత్రి నారా లోకేష్‌ను కోరారు.

# స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మించండి సారూ..

**మంత్రి లోకేష్‌కు జైభీమ్ యువసేన సభ్యులు చిన్నారి విద్యార్థులతో కలిసి వినతి**

**హోసూరులో పాఠశాల విద్యార్థుల భద్రతపై ఆందోళన**

**అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి**



**పత్తికొండ మన జనప్రగతి జూలై 30:–**పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో సోలార్ ప్రాజెక్ట్ భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు జైభీమ్ యువసేన సభ్యులు, ఎస్‌డబ్ల్యూఎంపీపీ పాఠశాల విద్యార్థులతో కలిసి వినతిపత్రం అందించారు. గ్రామంలోని ఎస్‌డబ్ల్యూఎంపీపీ పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని వారు కోరారు. ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థుల భద్రతపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. పాఠశాల సమీపంలోనే ప్రధాన రహదారి ఉండటంతో నిత్యం రద్దీగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, చిన్నారులకు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నామని పేర్కొన్నారు. అలాగే హోసూరు గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి నివసిస్తున్నారని, జనాభా పదివేలకు పైగా ఉండగా ఓటర్ల సంఖ్య సుమారు ఎనిమిది వేల వరకు ఉందని తెలిపారు. గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని మంత్రి లోకేష్‌ను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని జై భీమ్ యువసేన సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# వినూత్న ఆవిష్కరణలకు వేదికగా.. "స్టార్ట్ అప్ కడప": జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప,మన జనప్రగతి జూలై 30 :–** సరికొత్త ఆలోచనలు, వినూత్న ఆవిష్కరణలకు వేదికగా జిల్లా యువతను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రూపుదిద్దుకుంటున్న "స్టార్ట్ అప్ కడప" ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెంటర్ త్వరలో ప్రారంభానికి సిద్ధమవుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావనతో కలిసి నిర్మాణ పనులను పూర్తి చ్చేసుకుని చకచకా జరుగుతున్న ఫినిషింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భవనం బాహ్య నిర్మాణ పనులను వారంలోపు పూర్తి చేసి, వెంటనే అంతర్గత సదుపాయాల ఏర్పాటును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఇంటి నుంచి ఒక స్టార్ట్‌అప్ ఆవిర్భవించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా "స్టార్ట్ అప్ కడప" రూపుదిద్దుకుంటోందన్నారు. ఇది కేవలం ఒక భవనం కాదని.. యువత ఆలోచనలకు, ఆవిష్కరణలకు, కొత్త వ్యాపారాల ఆరంభానికి బలమైన వేదికగా నిలవనుందన్నారు. ఈ కేంద్రం ద్వారా స్టార్ట్‌అప్ వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థలకు అవసరమైన మార్గదర్శకత్వం, ఆధునిక సదుపాయాలు, ప్రోత్సాహం లభిస్తాయని తెలిపారు. కడపను పారిశ్రామిక అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నిర్మాణ పనుల పరిశీలనలో కేఎంసీ కమిషనర్ భవానీ ప్రసాద్, హౌసింగ్ ఇంజనీర్లు, ఏడీపీ యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

మన జనప్రగతి

31- 07 - 2026



## అంబులెన్స్‌లోనే సురక్షిత ప్రసవం...తల్లి,శిశువు క్షేమం

**గాలివీడు మన జనప్రగతి జులై 30:**-ఎన్‌పీ కుంట మండలం హోసంవారిపల్లె గ్రామానికి చెందిన ఓ గర్భిణికి అకస్మాత్తుగా ప్రసవ వేదనలు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అయితే ఎన్‌పీ కుంట మండలంలో 108 అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో గాలివీడు 108 అంబులెన్స్‌కు సమాచారం చేరవేశారు. సమాచారం అందుకున్న గాలివీడు 108 సిబ్బంది వెంటనే హసన్‌వారి పల్లెకు చేరుకుని గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలో ప్రసవ వేదనలు తీవ్రం కావడంతో అత్యవసర పరిస్థితిని చాకచక్యంగా ఎదుర్కొన్న 108 అంబులెన్స్ సిబ్బంది, అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవ చికిత్స చేయడం జరిగింది. అనంతరం తల్లిని, నవజాత శిశువును సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమయస్ఫూర్తితో స్పందించి తల్లి, శిశువు ప్రాణాలను సురక్షితంగా కాపాడిన గాలివీడు 108 అంబులెన్స్ సిబ్బందిని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర వైద్య సేవల్లో 108 సిబ్బంది మరోసారి తమ సేవా తత్వాన్ని చాటుకున్నారు..

## పులివెందుల ఆహార సాంకేతిక కళాశాలలో టమాటో ప్రాసెసింగ్‌పై శిక్షణ



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 30:**- స్థానిక కాలేజ్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీలో ఐసీఎఆర్ ఎస్.సి.ఎస్.పి ప్రాజెక్ట్ కింద 'టమాటో ప్రాసెసింగ్, విలువ జోడింపు' పై నాల్గవ నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో టమాటో ధరలు తగ్గినప్పుడు నష్టపోకుండా సాస్,కెచప్, పౌడర్ వంటి ఉత్పత్తులుగా మార్చి ఆదాయం పొందవచ్చని అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.మాధవ తెలిపారు. సాస్,కెచప్ తయారీని డాక్టర్ కీర్తి రెడ్డి ప్రదర్శించారు. ట్రే-డ్రయర్ ద్వారా టమాటో పౌడర్ తయారీని ఇంజినీర్ నజ్మా వివరించారు. టమాటో గుజ్జు (పుల్ప్ ) తయారీని డాక్టర్ రాజేష్,సోలార్ కోల్డ్ స్టోరేజ్ నిల్వ పద్ధతులను డాక్టర్ సాయి శ్రీనివాస్ వివరించారు. శిక్షణకు హాజరైన వేముల, పులివెందుల ప్రాంతాల ఎస్సీ వర్గ మహిళలు,రైతులకు శిక్షణా మాన్యువల్ బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ అధికారి ఆంజనేయులు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ జాకీర్ భాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం వాసుదేవతలకు ప్రత్యేక పూజలు

### - గాడిదలకు సంప్రదాయబద్ధంగా వివాహం చేసి గ్రామంలో ఊరేగింపు



**హాలహర్వి మన జనప్రగతి జూలై 30:**-హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుతూ మడివాళ సంఘం నాయకుల ఆధ్వర్యంలో వాసుదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మగ, ఆడ గాడిదలను పూలతో అందంగా అలంకరించి గంగి పూజ చేశారు. అనంతరం సంప్రదాయబద్ధంగా గాడిదలకు వివాహం జరిపించి, మేళతాళాల నడుమ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మడివాళ సంఘం నాయకులు గుడుదయ్య, వీరేష్, పెద్దగాది, ఈశ్వర, డిష్ మల్లి, ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు గూళ్యం ఎల్లప్ప, మల్లికార్జునతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీపై దుష్ప్రచారం రుజువు చేస్తే రాజీనామా

### • సున్నా స్థాయికి వైసీపీ పతనం: ఎమ్మెల్సీ పేరాబత్తుల




**కాకినాడ రూరల్ మన జనప్రగతి జూలై 30:**-కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తుందని దానిని నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం కాకినాడ రూరల్ సర్పవరంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ డీఎస్సీ నియామకాల వ్యవహారంలో ఎలాంటి తప్పు జరగలేదని, ఒకవేళ లొసుగులు గానీ, అక్రమాలు గానీ జరిగినట్లు వైసీపీ నాయకులు నిరూపిస్తే తాను తక్షణమే తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమని బహిరంగ సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేకే ప్రతిపక్ష వైసీపీ నిందలు వేస్తున్నాయని మండిపడ్డారు. హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఇచ్చిన హామీల అమలుకు పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఒకవేళ పొరపాట్లు జరిగితే నైతిక బాధ్యత వహించడానికి ప్రభుత్వం ఎప్పుడూ వెనుకాడదని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి అంశాన్ని ప్రభుత్వం మర్చిపోలేదని, అయితే కేవలం భృతి ఇవ్వడం కంటే యువతకు విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించి, పరిశ్రమల స్థాపన ద్వారా యువత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేరాబత్తుల చెప్పారు. నిరుద్యోగ భృతితో పాటు వివిధ హామీలపై సీఎం నారా చంద్రబాబు త్వరలోనే స్పష్టత ఇస్తారని వెల్లడించారు. సంక్షేమ పథకాలను మరింత విస్తరిస్తున్నామని, కొత్తగా అర్హత సాధించిన లబ్ధిదారులకు వచ్చే నెల నుండి గృహ సంబంధిత ప్రయోజనాలను అందించేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇప్పటికే వైసీపీ ప్రజా విశ్వాసం కోల్పోయిందని డీఎస్సీ అంశం నుంచి సున్నా స్థాయికి గ్రాఫ్ పడిపోయిందని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేరుస్తామని రాజశేఖర్ తెలిపారు.

## జాతీయ స్థాయి బ్యాడ్మింటన్‌లో పులివెందుల విద్యార్థిని దివ్యశ్రీకి స్వర్ణ పతకం

### - విద్యతో పాటు క్రీడలు ముఖ్యం ముఖ్య అతిథి భూమిరెడ్డి ఉమాదేవి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 30:**జమ్మూ అండ్ కాశ్మీర్‌లోని జమ్మూ తావిలో 'నేషనల్ కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్' ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 26 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పులివెందులకు చెందిన విద్యార్థిని వై.దివ్యశ్రీ అద్భుత ప్రతిభ కనబరిచింది. అండర్-14 బాలికల బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో దివ్యశ్రీ అత్యుత్తమ ప్రదర్శనతో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం (గోల్డ్ మెడల్) సాధించింది. జాతీయ స్థాయిలో విజేతగా నిలిచిన ఈ విద్యార్థినిని ఆమె చదువుతున్న ఎక్సలెంట్ నాగార్జున స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. పాఠశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన భూమిరెడ్డి ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థుల మానసిక,శారీరక వికాసానికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించి పట్టణానికి, పాఠశాలకు మంచి పేరు తెచ్చిన వై.దివ్యశ్రీని ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొని దివ్యశ్రీకి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాల సమగ్రాభివృద్ధికి జీపీడీపీ ప్రణాళికలు కీలకం..!

**ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనుల ఎంపిక**

**వేముల మండల స్థాయి శిక్షణలో జడ్పీటీసీ కొకటం వెంకట బయపురెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి**

**జీపీడీపీపై అవగాహనతో ప్రణాళికలు రూపొందించాలన్న ఎంపీడీవో శారదమ్మ**







**వేముల మన జనప్రగతి జులై 30:**-గ్రామ ప్రజల అవసరాలు, స్థానిక వనరులను పరిగణనలోకి తీసుకుని గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు (జీపీడీపీ) రూపొందిస్తేనే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని వేముల మండల ఎంపీపీ చల్లా గంగాదేవి,జడ్పీటీసీ సభ్యుడు కొకటం వెంకట బయపురెడ్డిలు పేర్కొన్నారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ఆధ్వర్యంలో 202627 సంవత్సరానికి సంబంధించి జీపీడీపీ రూపకల్పనపై గురువారం వేముల మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గ్రామ సభల్లో ప్రజల అభిప్రాయాలు, సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చి రూపొందించే ప్రణాళికలే అభివృద్ధికి పునాదిగా నిలుస్తాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేయాలని సూచించారు. ఎంపీడీవో మద్దూరి శారదమ్మ మాట్లాడుతూ..జీపీడీపీ ప్రణాళికల రూపకల్పనలో గ్రామ ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామాల్లోని సమస్యలను గుర్తించి, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ అభివృద్ధి లక్ష్యాలను సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ నిధులు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ శిక్షణలో జీపీడీపీ రూపకల్పన, గ్రామ సభలు, మహిళా సభలు, బాల సభలు, తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, విద్య, మౌలిక వసతులు, స్థానిక ఆదాయ వనరుల పెంపు తదితర అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## తక్కువ ధరకు సన్న బియ్యం

### • ఆగస్టు 1 నుంచి జిల్లాలో అమలు: జేసీ అపూర్వ భరత్



**కాకినాడ మన జనప్రగతి జూలై 30:**-బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలను నియంత్రించి పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందుబాటు ధరలో అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రోగ్రామ్ (ఎంఐపీ)ను ఆగస్టు 1 నుంచి కాకినాడ జిల్లాలో అమలు చేయనున్నట్లు కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఎంఐపీ కింద ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయిస్తామని తెలిపారు. సూపర్ ఫైన్ రైస్, స్టీమ్ (బీపీటీ) రైస్ కిలో రూ.52, రా (బీపీటీ) రైస్ కిలో రూ.50కు అందుబాటులో ఉంటాయని చెప్పారు. పంపిణీలో పారదర్శకత, సరుకు నాణ్యత, సరైన తూకాలు, నిర్ణీత ధరల అమలుపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని వెల్లడించారు. బియ్యం సేకరణ, రవాణా, పంపిణీ ప్రక్రియలను పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, రైస్ మిల్లర్లతో సమన్వయం చేస్తూ ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని రైతు బజార్లు, ప్రత్యేక విక్రయ కేంద్రాలకు అవసరమైన సన్న బియ్యాన్ని నిరంతరం సరఫరా చేయాలని రైస్ మిల్లర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అధిక ధరలకు విక్రయించడం, నిల్వలను దుర్వినియోగం చేయడం, తూకాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రోజు విక్రయ కేంద్రాల వద్ద స్టాక్, అమ్మకాలు, వినియోగదారుల వివరాలను జిల్లా యంత్రాంగం పర్యవేక్షిస్తుందని, ప్రజలు ప్రభుత్వం గుర్తించిన అధికారిక విక్రయ కేంద్రాల నుంచే నిర్ణీత ధరలకు బియ్యం కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ కోరారు. సమావేశంలో డీఎస్‌వో (ఎఫ్‌ఏసీ) టి ప్రసన్న లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా గురువులకు ఘన సన్మానం


### - వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా వేడుకలు



**రాయచోటి మన జనప్రగతి జూలై 30:**గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాయచోటి పట్టణంలోని ఎస్.ఎన్. కాలనీ, బాలాజీ నగర్‌లోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కేశవ శర్మ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, స్వామివారి ఉత్సవమూర్తుల ఊరేగింపు, గురువుల సన్మానం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను ఆలయ మాడవీధుల్లో భక్తుల నామస్మరణల మధ్య ఘనంగా ఊరేగించారు. పద్మావతి మహిళా బృందం నిర్వహించిన కోలాట ప్రదర్శనలు, డప్పు వాయిద్యాలు, గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి. గురు పౌర్ణమి సందర్భంగా రేపన సంజీవయ్య (చిన్న షామియానా) కుటుంబ సభ్యులు సమాజానికి విశిష్ట సేవలందిస్తున్న ఎనిమిది మంది గురువులను శాలువాలు, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో ఎంపీపీ పాఠశాల, వల్లూరువాండ్లపల్లికి చెందిన నల్లమల శ్రీనివాసులు, ఎంపీపీ పాఠశాల, బీసీ కాలనీ, రామాపురానికి చెందిన పులుపుతూరి సుజాత దంపతులు ఉన్నారు. ఈ సందర్భంగా రేపన సంజీవయ్య మాట్లాడుతూ, గురువు విద్యతో పాటు నైతిక విలువలు, సంస్కారం, ధర్మబద్ధమైన జీవన విధానాన్ని బోధిస్తూ విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే మహోన్నత వ్యక్తి అని అన్నారు. వేదవ్యాస మహర్షి అందించిన జ్ఞాన సంపద, భగవద్గీత బోధనలు మానవాళికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కేశవ శర్మ స్వామి మాట్లాడుతూ, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే గురువులను సన్మానించడం అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమం అనంతరం రేపన సంజీవయ్య (చిన్న) కుటుంబ సభ్యులు భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ప్రతి పౌర్ణమి రోజున అన్నదానం చేసే అవకాశం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదించిన వరమని, ఈ సేవను నిరంతరం కొనసాగిస్తానని సంజీవయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపన నరసింహులు, మల్లెల కృపాచారి, ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, ఉపాధ్యాయులు, భక్తులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ తెలుగుదేశంతో ప్రభుత్వ విజయాల ప్రచారం

- గోవిందవాడలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన
- ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తాం
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.



**బొమ్మనహాల్ మన జనప్రగతి జూలై 30:**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వానికి ప్రజలు అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. బొమ్మనహాల్ మండలం గోవిందవాడ గ్రామంలో సోమనాథ్ గౌడ్, కావలి వేమన్న, ఎస్.జి. వన్నురుస్వామి, సుంకన్న, సి. వన్నురుస్వామి ఆధ్వర్యంలో "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి గ్రామ ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామస్తులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, సూచనలను తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సోమనాథ్ గౌడ్, కావలి వేమన్న, ఎస్.జి.వన్నురుస్వామి,సుంకన్న, చేవుల వన్నురుస్వామి,ఆర్.వన్నురుస్వామి, పోటో కుమార్, భంగి లోకేష్, నటరాజు, సొంటి సోమశేఖర్, పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక



# ఆగస్టు 7 నుంచి 10 వరకు తిరుపతి శ్రీకోదండరామస్వామివారి పవిత్రోత్సవాలు

**- గోడపత్రికలు,బుక్‌లెట్లను ఆవిష్కరించిన టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర**



**తిరుపతి మన జనప్రగతి జూలై 30:–** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఆగస్టు 7 నుంచి 10వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్న పవిత్రోత్సవాల గోడపత్రికలు, బుక్‌లెట్లను టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర గురువారం తిరుపతిలోని శ్రీ పద్మావతి అతిథి గృహంలో ఆవిష్కరించారు. **ఆగస్టు 7న అంకురార్పణతో శ్రీకారం** ఆగస్టు 7వ తేదీ సాయంత్రం అంకురార్పణతో పవిత్రోత్సవాలు ప్రారంభమవుతాయి. ఇందులో భాగంగా మేదినీ పూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణ వంటి వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.ఆలయ పవిత్రత పరిరక్షణే పవిత్రోత్సవాల ప్రధాన ఉద్దేశ్యం.వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి సందర్భాల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయితే యాత్రికులు లేదా ఆలయ సిబ్బంది ద్వారా తెలియక జరిగే దోషాల నివారణ, ఆలయ పవిత్రతను కాపాడడం కోసం ప్రతి ఏడాది మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# టిడిపితో గడపకు అభివృద్ధి,సంక్షేమం: టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్



**రామాపురం మన జనప్రగతి జులై 30:–** రవాణా యువజన మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా రామాపురం మండలం సరస్వతి పల్లి గ్రామం హరిజనవాడలో 53వ బూతు నందు పిల్లిండ్ల మహేష్ టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి మహేష్ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల అభివృద్ధి సంక్షేమంపై కూటమి ప్రభుత్వం అభివృద్ధిపై కరపత్రాలు పంపిణీ చేశారు కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి విజయాలను వివరించి వీటిని ప్రజలకు వివరించారు కార్యక్రమ పర్యవేక్షణకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి వెళ్లి అలాగే గ్రామంలో నాయకులతో కలిసి కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ గంప సుబ్బరాయుడు, నియోజవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, టిడిపి నాయకులు బాబు, కదిరప్ప, జాఫర్ వల్లి, ఖాదర్ భాష, కదిరప్ప నాయుడు, సుబ్బనారాయణ, పిల్లిండ్లలక్షుమయ్య , సుబ్బరాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు

# మున్సిపల్ పరిధిలోని పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి: వైఎస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూలై 30:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిల్ ఆమోదం పొందిన పెండింగ్ పనులకు తక్షణమే టెండర్లు పిలవాలని,ఇప్పటికే టెండర్లు పూర్తయిన పనులను ఆలస్యం చేయకుండా ప్రారంభించి పూర్తి చేయాలని వైఎస్సార్‌సీపీ మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి అధికారులను కోరారు. గురువారం మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌తో కలిసి ఆయన మున్సిపల్ కమిషనర్ తనూజకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత కౌన్సిల్ సమావేశాల్లో ఆమోదం పొందిన పలు అభివృద్ధి పనులు ఇప్పటికీ ఆచరణలోకి రాకపోవడంతో పుర ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా రోటరీపురం లోని రోడ్లు,యుజిడి పనులకు వెంటనే టెండర్లు పిలవాలని,చెన్నారెడ్డి కాలనీ యుజిడి పనులను తక్షణమే చేపట్టాలని,అలాగే సియోన్‌పురం లోని స్టోర్మ్ వాటర్ డ్రెయిన్ టెండర్ ప్రక్రియను పూర్తి చేసి,నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు.పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాల కొరత ఉందని రాత్రి వేళల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు.ప్రజా సమస్యలతో ముడిపడి ఉన్న ఈ పనులను అధికారులు ప్రాధాన్యత అంశంగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,వైఎస్సార్‌సీపీ పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడారిలా మారిన చెన్నూరు పెన్నా నది

**- అడుగంటుతున్న పొర్లు,సాగునీరు తాగునీటికి ఆందోళన**





**చెన్నూరు మన జనప్రగతి జులై 30:–**ఈ ఏడాది జూన్ జూలైలో ఏలినవో ప్రభావంతో వర్షాలు కురవపోవడం పెన్నా నది ఎగువుభాగంలో పెన్నా కుందు పాపాగ్ని నదులు ద్వారా రావలసిన నీరు అందకుండా పోవడంతో నదులు ఎడారిగా మారడం చెన్నూరు వద్ద గత 20 రోజులుగా పెన్నా నదిలో నీరు లేకపోవడంతో ఎడారిలా మారింది. పెన్నా నది పరివాహక వ్యవసాయ రైతులు బోర్లలో నీరు తగ్గిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చెన్నూరు కొక్కరాయపల్లి కొండపేట కనుపర్తి బలిసింగాయపల్లి నజీర్ బేగుపల్లి గుర్రంపాడు ఓబులంపల్లి గ్రామాల్లో బోర్లలో నీరు తగ్గిపోవడంతో నీటి కొరత ఏర్పడుతుందన్న ఆందోళనలో గ్రామాల ప్రజలు ఉన్నారు. పెన్నా నదిలో నీరు లేకపోవడంతో రజకులు బట్టలు ఉతికేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, పశువులకు నీ రు కూడా దొరకని ఏర్పడింది,కడప నగరానికి త్రాగునీరు అందించే రామనపల్లి, వాటర్ గెండి, లింగంపల్లి ప్రాంతాల్లో వేసిన బోర్లలో నీరు తగ్గుతుండడంతో కడప నగరానికి నీటి కొరత ముంచుకొస్తున్నది. ఇలాగే కొనసాగితే త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు అవకాశాలు ఉన్నాయి. కడప నగరానికి త్రాగునీటిని దృష్టిలో పెట్టుకొని గండికోట మైలవరం జలాశయం నుంచి పెన్నా నదికి నీటిని విడుదల చేసేందుకు జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మైలవరం నుంచి కడప నగరానికి త్రాగునీరు అందించేందుకు గురువారం అక్కడ అధికారులు నీటిని విడుదల చేసినట్లు తెలిసింది. చెన్నూరు వద్దకు పెన్నా నది ద్వారా నీరు వచ్చేందుకు రెండు రోజులు సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. పెన్నా నదిలో ఎక్కడబడితే అక్కడ పెద్ద ఎత్తున ఇసుక తరలించకపోవడం వల్ల భారీగా గుంతలు ఏర్పడ్డాయి. ఎంతవరకు నీరు అందుతుందో వేచి చూడాలి,

# పునర్విక‌కు కొత్త జీవితం..రూ.6 కోట్ల ప్రాణరక్షక ఇంజెక్షన్

**● మంత్రి నారా లోకేష్ సాయం**





**కర్నూలు బ్యూరో పత్తికొండ మన జనప్రగతి జూలై 30:–**పత్తికొండ నియోజకవర్గానికి చెందిన చిన్నారి జె.ఎం. పునర్విక శిరి అరుదైన ఎస్ఎంఏ టైప్1 వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో ఉన్న సమయంలో, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ ఆమె పరిస్థితిని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి వెంటనే స్పందించిన మంత్రి లోకేష్ అవసరమైన సహాయాన్ని అందించి, సుమారు రూ.6 కోట్ల విలువైన ప్రాణరక్షక ఇంజెక్షన్ అందేలా చర్యలు తీసుకున్నారు.ఆ ఇంజెక్షన్‌తో పాటు అత్యాధునిక వైద్యం అందడంతో ప్రస్తుతం చిన్నారి పునర్విక పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా ఉంది.ఈ నేపథ్యంలో గురువారం పునర్విక కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ లను కలిసి తమ కుమార్తెకు కొత్త జీవితాన్ని ప్రసాదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలకు సంబంధించిన ప్రతి అంశంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందిస్తోందని, మంత్రి నారా లోకేష్ చొరవతో పునర్వికకు సకాలంలో చికిత్స అందడం ఆనందంగా ఉందని అన్నారు. చిన్నారి సంపూర్ణ ఆరోగ్యంతో పెరిగి పెద్దదై ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు

**నల్లపురెడ్డిపల్లిలో ఘనంగా ఇంటింటికీ టీడీపీ**

**రెండు సంవత్సరాల అభివృద్ధిని వివరించిన పరిశీలకులు సామకోటి ఆదినారాయణ**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 30:**పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లి గ్రామంలో గురువారం 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు సామకోటి ఆదినారాయణతో కలిసి నల్లపురెడ్డిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు సారెడ్డి పెద్దబాబు రెడ్డి,నాయకులు ప్రతి ఇంటికీ తిరిగారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, సాధించిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామంలోని ప్రతి కుటుంబానికి వివరంగా తెలియజేశారు.ప్రభుత్వం అందిస్తున్న పాలన పట్ల మరియు సంక్షేమ పథకాల పట్ల నల్లపురెడ్డిపల్లి ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారని నాయకులు పేర్కొన్నారు.అనంతరం గ్రామస్తులతో మాట్లాడి,వారి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బూత్ కో–కన్వీనర్ సారెడ్డి చైతన్య రెడ్డితో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిపై రాచమల్లు ఘాటు విమర్శలు

**- రాజీనామా చేయాలని డిమాండ్..!**



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 30:–** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వ పాలనపై ఎమ్మెల్యే వరద చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వం వైఫల్యాన్ని అంగీకరించినట్లేనని ఆయన అన్నారు.ఎన్నికలకు ముందు అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పిన నాయకులు ఇప్పుడు ఆ హామీలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మార్కెట్ యార్డు వ్యవహారాలు, పేకాట క్లబ్బులు, ఇసుక అక్రమ రవాణా వంటి అంశాలను ప్రస్తావిస్తూ ఎమ్మెల్యే కుటుంబంపై పలు ఆరోపణలు చేశారు. చౌడూరు ప్రాంతంలో ఇసుక అక్రమంగా తరలించి భారీగా డబ్బులు సంపాదిస్తున్నారని, దీనిపై ఫిర్యాదులు చేసిన అధికారులను ఒత్తిడికి గురి చేశారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వంలోని అధికారులపై ప్రజలు తిరుగుబాటు చేయాలని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన రాచమల్లు, ప్రజలు తిరుగుబాటు చేయాల్సింది అధికారులపై కాదని, ప్రభుత్వ వైఫల్యాలకు బాధ్యత వహిస్తున్న కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యేలపై అని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి స్వయంగా ఒప్పుకున్నందున ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల మంత్రి నారా లోకేష్ ప్రొద్దుటూరు పర్యటన సందర్భంగా ఎమ్మెల్యేను మందలించడంతోనే ఆయన ఇటువంటి వ్యాఖ్యలు చేశారని భావిస్తున్నామని రాచమల్లు పేర్కొన్నారు.

# సొంత నిధులతో మట్టి రోడ్డు నిర్మించిన మాజీ సర్పంచ్ లింగాల పార్వతమ్మ

**● గంగమ్మ ఆలయానికి రాకపోకలు సులభతరం**

**● గ్రామాభివృద్ధికి స్వచ్ఛందంగా ముందడుగు**



**వేముల మన జనప్రగతి జూలై 30:–** వేముల మండలం పరిధిలోని స్థానిక బెస్తవారిపల్లె గ్రామం నుంచి గంగమ్మ గుడి వరకు భక్తులు, గ్రామ ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉండేలా మండల మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి (వేల్పుల రాము) తల్లి మాజీ సర్పంచ్ లింగాల పార్వతమ్మ తన సొంత నిధులతో రూ.2 లక్షలు ఖర్చు చేసి మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టారు.గతంలో రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రామ ప్రజలు,ఆలయానికి వచ్చే భక్తుల సమస్యలను గుర్తించి ఈ అభివృద్ధి పనిని చేపట్టారు.వర్షాకాలంలోనూ రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్థులు తెలిపారు.గ్రామాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధతో ఎలాంటి స్వార్థం లేకుండా స్వచ్ఛందంగా రోడ్డు నిర్మాణం చేపట్టిన మాజీ సర్పంచ్ లింగాల పార్వతమ్మను గ్రామస్థులు అభినందించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి సేవలందిస్తున్న ఆమెను పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.





# సింహాద్రిపురంలో జీపీడీపీ వన్ డే ఓరియంటేషన్ ప్రోగ్రామ్ విజయవంతం

**సింహాద్రిపురం మన జనప్రగతి జులై 30:–** సింహాద్రిపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ్ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ (జీపీడీపీ)పై ఒక రోజు ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ ) పి.శ్రీనివాస రెడ్డి,ఎంపీపీ (మండల ప్రెసిడెంట్) కె.అరుణల ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి,భవిష్యత్ ప్రణాళికల రూపకల్పన,సంక్షేమ పథకాల అమలుపై అధికారులకు,ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు,స్పెషల్ ఆఫీసర్లు,ఐసీడీఎస్ సూపర్వైజర్లు,అసిస్టెంట్ ఇంజనీర్లు,పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.అధికారులు,ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది అందరి పరస్పర సహకారంతో ఈ అవగాహన కార్యక్రమం ఎంతో విజయవంతంగా ముగిసింది.


# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

**- అగ్నిమాపక అధికారి బి.శివరామిరెడ్డి**



**వేంపల్లె మన జనప్రగతి జూలై 30:–**అగ్ని ప్రమాదాల నివారణపై విధ్యార్థులకు అవగాహన కల్పించినట్లు అగ్నిమాపక అధికారి బి.శివరామిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక అక్షర బాలికల జూనియర్ కళాశాలలో ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను డెమో ద్వారా అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఆందోళన చెందకుండా నివారణ చర్యలపై దృష్టి సారించాలని అధికారి శివరామిరెడ్డి సూచించారు. కళాశాల కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయ భారతి, అగ్నిమాపక సిబ్బంది వెంకట సుబ్బయ్య, సురేంద్రరెడ్డి, సంజీవరెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# తెలుగు పరిశోధకురాలు రత్నకుమారికి వైవియూ డాక్టరేట్



**కడప మన జనప్రగతి జులై 30:–** యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పరిశోధక విద్యార్థిని గంటెపోగు రత్నకుమారి కి వై.వి.యూ డాక్టరేట్ ని ప్రదానం చేసింది. తెలుగు శాఖ ఆచార్యులు జి.పార్వతి పర్యవేక్షణలో " ఒక దశాబ్ది రాయలసీమ నవలలు–ఒక పరిశీలన (2011–2020)" అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఈ డాక్టరేట్ ని ప్రదానం చేసినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణా అధికారి ఆచార్య కె.యస్.వి. కృష్ణారావు ప్రకటించారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూర్ చెందిన రత్నకుమారి తల్లిదండ్రులు నాగభూషణం బేబీ. కూలి పనులు చేసుకుని రత్నకుమారిని చదివించారు. ఈమె యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యు జి సి) నెట్ అర్హత సాధించి ఫెలోషిప్ అందుకుని పీహెచ్డీ ప్రవేశం పొందారు. ఏపీ సెట్ కూడా అర్హత సాధించారు. వారి గ్రామం నుంచి తొలి డాక్టరేట్ ఈమె. రత్నకుమారి రాసిన పరిశోధనా వ్యాసాలు పలు జాతీయ అంత ర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితం అయ్యాయి. డాక్టరేట్ అందు కున్న సందర్భంగా విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య బెల్లం కొండ రాజశేఖర్, కుల సచివులు ఆచార్య పుత్తా పద్మ, ప్రిన్సిపాల్ ఆచార్య టి. శ్రీనివాస్, తెలుగు విభాగ ఆచార్యులు పార్వతి, ఎన్ ఈశ్వర్ రెడ్డి, విబాగాధిపతి ఎం ఎం వినోదిని, పి. రమాదేవి, టి. రాంప్రసాద్ రెడ్డి, స్కాలర్లు విద్యార్థులు ప్రశంసించారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
31- 07 - 2026

## ప్రొద్దుటూరులో అవినీతి అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలి: మాజీ ఎంపీపీ ఝాన్సీ రాణి



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 30:**–ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రొద్దుటూరులో ప్రభుత్వ అధికారుల అవినీతి తారాస్థాయికి చేరిందని చేసిన వ్యాఖ్యలు బాధాకరమైనవే అయినప్పటికీ వాస్తవ పరిస్థితులను ప్రతిబింబిస్తున్నాయని మాజీ ప్రొద్దుటూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఝాన్సీ రాణి పేర్కొన్నారు.ప్రొద్దుటూరులో అవినీతికి పాల్పడిన అధికారులపై జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర కూటమి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేసి, ప్రజా ధనానికి జరిగిన నష్టాన్ని వెలికితీయాలని కోరారు.అవినీతిని అరికట్టాల్సిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కూడా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించడం లేదని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు గమనార్హమని పేర్కొన్నారు.ఈ నెల 28న కొత్తపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో మున్సిపల్ కమిషనర్ స్వయంగా "అవినీతి కాస్తో కూస్తో జరుగుతోంది" అని సభాముఖంగా వ్యాఖ్యానించడం పరిస్థితులకు నిదర్శనమని తెలిపారు. అలాగే ఇటీవల రోడ్ల నాణ్యతలో అవినీతి జరిగిందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధారాలతో సహా వెల్లడించిన విషయాన్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.ప్రొద్దుటూరులో అవినీతి అధికారుల జాబితాను సిద్ధం చేసి, వారి వల్ల ప్రభుత్వానికి, ప్రజలకు జరిగిన నష్టాన్ని ఆధారాలతో సహా పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆమె కోరారు. "మాది మంచి ప్రభుత్వం" అనే ప్రభుత్వ నినాదానికి తగ్గట్టుగా పారదర్శక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి పరిస్థితులు నెలకొన్న ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం కొత్తపల్లి గ్రామపంచాయతీని మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయడం సమంజసం కాదని ఝాన్సీ రాణి అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజలు, పెద్దలు, గ్రామ నాయకులు ఈ అంశంపై మరోసారి సమగ్రంగా ఆలోచించి గ్రామ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఫైరింగ్‌లో స్వర్ణ పథకం అందుకున్న ఎన్‌సిసి క్యాడెట్ వైష్ణవి



**చిట్వేలి మన జనప్రగతి జూలై 30:**–చిట్వేలి పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్‌సిసీ క్యాడెట్ గోర్ల వైష్ణవి ఫైరింగ్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బెస్ట్ ఫైరర్ గా ఎంపికై స్వర్ణ పతకాన్ని అందుకున్నారు. 30 ఆంధ్ర బెటాలియన్ కడప ఎన్‌సిసి నగర్ లో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో తిరుపతి గ్రూప్ కమాండర్ కల్నల్ సతీందర్ ధాహియా చేతుల మీదుగా వైష్ణవి స్వర్ణ పతకాన్ని అందుకోవడం పాఠశాలకు, చిట్వేలు మండలానికి గర్వకారణంగా నిలిచింది. ఫైరింగ్‌లో లక్ష్యసాధన, క్రమశిక్షణ, అద్భుతమైన ప్రతిభను కనబరిచినందుకు ఆమెకు ఈ అత్యున్నత గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఎన్‌సిసీ కార్యకలాపాల్లోనూ విశేష ప్రతిభ కనబరచడం ఆనందదాయకం ఆని అన్నారు. వైష్ణవి సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ గోర్ల వైష్ణవి గత మూడు నెలలుగా ఫైరింగ్ శిక్షణ శిబిరాలలో పాల్గొని సాధించిన ఈ విజయం మా పాఠశాల ఎన్‌సీసీ ట్రూప్‌కు ఎంతో గర్వకారణం అన్నారు. ఆమె భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు.

## 28 ఏళ్ల ఆర్టీసీ రైతు బజార్ అభివృద్ధి ఎప్పుడు..?

- ఆధునిక వసతులతో 'మోడల్ రైతు బజార్'గా తీర్చిదిద్దాలి..!
- పౌర సంక్షేమ సంఘం డిమాండ్




**కాకినాడ మన జనప్రగతి జూలై 30:**–1999 జనవరిలో ప్రారంభమైన కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ రైతు బజార్ 28 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోలేదని పౌర సంక్షేమ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఉన్న రేకుల షెడ్ల స్థానంలో ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవన సముదాయాన్ని నిర్మించి, రైతు బజార్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.దళారీల వ్యవస్థను నిర్మూలించి, రైతుల నుంచి నేరుగా వినియోగదారులకు తక్కువ ధరలకు తాజా కూరగాయలు అందించాలనే లక్ష్యంతో రైతు బజార్‌ను ఏర్పాటు చేశారని పౌర సంఘం కన్వీనర్, ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు తెలిపారు.అధికారుల నిర్లక్ష్యం, నిధుల కొరత, న్యాయపరమైన వివాదాల కారణంగా రైతు బజార్ అభివృద్ధి నిలిచిపోయిందని ఆరోపించారు.రైతు బజార్ పరిసరాల్లో సరైన మురుగునీటి పారుదల వ్యవస్థతో పాటు తాగునీరు,మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు లేక రైతులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కొందరు వ్యాపారుల ఆక్రమణలు, అనుమతులు లేని అదనపు దుకాణాల వల్ల స్థానికుల రాకపోకలకు ఆటంకం కలుగుతోందన్నారు.ఈ ప్రాంతంలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని, బర్మా కాలనీ ప్రజలు రహదారిని సక్రమంగా వినియోగించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.మార్కెటింగ్ శాఖ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో న్యాయపరమైన అడ్డంకులను పరిష్కరించి రైతు బజార్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని రమణరాజు కోరారు. కొత్త కాంప్లెక్స్ నిర్మాణ సమయంలో లైసెన్సు పొందిన వ్యాపారులకు సమీపంలో తాత్కాలిక పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి రైతు బజార్‌ను ఆదర్శవంతమైన మోడల్ రైతు బజార్‌గా తీర్చిదిద్దాలని కోరారు. నాలుగు ప్రాంతాల్లో వినియోగదారుల కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి మూడు నెలలకు సమావేశాలు నిర్వహించి సమస్యలపై ప్రభుత్వానికి నివేదికలు అందిస్తామని రమణరాజు వెల్లడించారు.

## అవినీతిని అరికట్టలేకపోతే ఎమ్మెల్యే రాజీనామా చేయాలి..!: కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 30**–ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అవినీతిని అరికట్టడంలో విఫలమయ్యారని, నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాషా డిమాండ్ చేశారు. గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఇటీవల ప్రొద్దుటూరులో అవినీతి విచ్చలవిడిగా ఉందని చేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని, అయితే అధికారంలోకి వచ్చి రెండేళ్లకు పైగా గడిచిన తర్వాత అవినీతి ఉందని అంగీకరించడం ఆయన పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.సొంత ప్రభుత్వంలో, సొంత నియోజకవర్గంలో అవినీతి జరుగుతోందని ఎమ్మెల్యే స్వయంగా అంగీకరిస్తే, పదవిలో కొనసాగేందుకు నైతిక హక్కు లేదని పేర్కొన్నారు. గతంలో బెట్టింగ్ మాఫియా, భూ మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటించినప్పటికీ, ప్రస్తుతం అలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

## అభివృద్ధి,సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..: ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

- ఎల్‌బీ నగర్‌లో "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం



**బొమ్మనహల్ మన జనప్రగతి జూలై 30:**–ఇంటింటికీ తెలుగుదేశం..రెండేళ్ల నమ్మకం,అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా బొమ్మనహల్ మండల పరిధిలోని ఎల్బీనగర్ గ్రామంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే,ప్రజా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తోందన్నారు,ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ,ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ఆర్థికాభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన, వ్యవసాయం,విద్య,వైద్యం, మహిళా సాధికారత వంటి అన్ని రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు,ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను పార్టీ నాయకులతో కలిసి ప్రజలకు పంపిణీ చేసి, ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై వారి అభిప్రాయాలను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు, ముఖ్యంగా గ్రామంలో తాగునీరు,రహదారులు, విద్యుత్,పారిశుద్ధ్యం తదితర సమస్యలను ప్రజల నుంచి నేరుగా తెలుసుకుని,సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని,అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు తిమ్మరాజు,కొత్తపల్లి మల్లికార్జున,ఎంపీపీ ముల్లంగి నాగమణి,నారాయణస్వామి, కే.మహేంద్ర,మండల కన్వీనర్ మల్లన్న,కె.మల్లికార్జున,బలరామిరెడ్డి, కేశవరెడ్డి,ధనుంజయ, అప్పారావు,కేసప్ప,సోమనాథ్ గౌడ్,ఎచ్.ఆనంద్,యస్.జి. వన్నూరుస్వామి, కావలి వేమన్న, సుంకన్న,సీ.వన్నూరుస్వామి, సొల్లాపురం బాబు,నర్సరీ శీన నవీన్,వేపమాను లేపాక్షి, సంగప్ప,కృష్ణాపురం శీనా,సైకిల్ షాప్ హనుమంతు,కావలి ప్రభాకర్,గ్యాస్ గోవింద,సాగర రవిచంద్ర,లేపాక్షి,దివాకర్, ఖాషింవలి,రామస్వామి,పోటో కుమార్,రమేష్, వెంకటకృష్ణ, అనిల్,చేన్నప్ప,నటరాజు,రాము మరియు అభిమాన కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాతమ్మ దేవాలయానికి రూ.61 లక్షలు నిధులు మంజూరు



**చిట్వేలి మన జనప్రగతి జూలై 30:**–చిట్వేలి మండలం కె.వి.ఆర.ఆర్ పురం గ్రామం లోని మాతమ్మ దేవాలయానికి ప్రభుత్వం ద్వారా 60 లక్షల రూపాయలు మంజూరు అయింది. ప్రభుత్వానికి మాతమ్మ దేవాలయం సమస్యను తెలియజేసిన రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి బాధ్యులు ముక్కా రూపానందరెడ్డి, రాజుకుంట మాజీ సర్పంచ్ గుత్తి నరసింహ సహకారం మరువలేమని గ్రామస్తులు తెలిపారు. మాతమ్మ ఆలయానికి కామన్ గుడ్ ఫండ్ సిజిఎఫ్ ద్వారా రూ. 61 లక్షలు నిధులు మంజూరు కావడంతో గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారన్నారు. ప్రత్యేకించి రాజుకుంట నరసింహ సేవాభావం సహకారంతోనే రూపానందరెడ్డి మరియు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ మా గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడంలో ఆయన చూపిన చొరవ అభినందనీయమని గ్రామస్తులు తెలియజేశారు. ముక్క రూపానంద రెడ్డి నాయకత్వంలో మా గ్రామ మాతమ్మ తల్లి ఆలయం తిరిగి పునర్జీవం పొందినందుకు వారు అందించిన సహకారాన్ని మరువబోమని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో మా అందరి ఆరాధ్య దైవం అమ్మ వారి ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా ప్రభుత్వానికి ప్రభుత్వ పెద్దలకి మా గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విధ్యార్థుల్లో నైతిక విలువలు ఎంతో అవసరం

- కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి
- ముగిసిన ఆధ్యాత్మిక విద్యా శిక్షణ




**వేంపల్లె మన జనప్రగతి జూలై 30:**–విధ్యార్థుల్లో నైతిక విలువలు ఎంతో అవసరమని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి అన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఆధ్యాత్మిక విద్యా శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ విధ్యార్థులకు చదువుతో పాటు భారతీయ సంస్కృతి, నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతన అవసరమన్నారు. నైతిక విలువలతో కూడిన విద్య భవిష్యత్ లో ఉన్నతమైన స్థాయికి చేరుస్తుందన్నారు. అలాగే పిరమిడ్ జ్ఞానపీఠం మాస్టర్ కె.శ్రీనివాసరావు ధ్యానం, ఆధ్యాత్మికత, గురువుల గొప్పతనం, నైతిక విలువలు, సమయపాలన, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై మార్గనిర్దేశం చేశారు. అలాగే కె.శ్రీనివాసరావు, ఇంద్రమ్మ, ఇంద్రాణిలను పాఠశాల కరస్పాండెంట్ ఘనంగా సత్కరించి, మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్లు ప్రేమానంద్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కిషోర్, నాయుడు, దస్తగిరి, రామయ్య, వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికం,నైతిక విలువలపై అవగాహన

- కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి






**వేంపల్లె మన జనప్రగతి జూలై 30:**–అధ్యాత్మికం, నైతిక విలువలపై విధ్యార్థులకు అవగాహన కల్పించినట్లు శ్లోక పాఠశాల కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి వెల్లడించారు. గత రెండు రోజులుగా గురుపూర్ణిమ సందర్భంగా జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సీనియర్ పిరమిడ్ మాస్టర్ కె.శ్రీనివాసరావుచే ఆధ్యాత్మిక విద్యా శిక్షణ గురించి సెమినార్ నిర్వహించారు. అనంతరం బండి నవనీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, విధ్యార్థుల్లో కలిగే ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, క్రమశిక్షణపై వివరించారు. సెమినార్ లో విధ్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చెప్పిన అంశాలను శ్రద్ధగా విన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్ మనోహర్ రెడ్డి, ప్రేమానంద్ రెడ్డి, కిషోర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**బొమ్మనహాల్ మన జనప్రగతి జూలై 30:**–మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సిద్ధరాంపురం గ్రామంలో కరోనా,డయేరియా, డెంగు,మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ..ప్రస్తుత వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కరోనా నివారణకు మాస్క్ ధరించడం,తరచూ చేతులు శుభ్రంగా కడుక్కోవడం, దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు చేతి రుమాలు ఉపయోగించడం వంటి జాగ్రత్తలు పాటించాలని వివరించారు,అలాగే డయేరియా నివారణకు కాచి చల్లార్చిన నీటినే తాగాలని,పరిశుభ్రమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. డెంగు,మలేరియా నివారణకు ప్రతి వారం డ్రై డే పాటించడం, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడడం,దోమతెరలు ఉపయోగించడం వంటి చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాషిని, ఉపాధ్యాయులు సూర్యనారాయణ,నాగేంద్ర, లక్ష్మీనారాయణ,ఆరోగ్య కార్యకర్త వెంకటరమణ,ఆశా కార్యకర్త నాగవేణి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆగస్టు 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ




**కాకినాడ మన జనప్రగతి జూలై 30:**–ఆగస్టు 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని పటిష్టంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. జిల్లాలో 2,66,152 మంది లబ్ధిదారులకు రూ.116.72 కోట్ల పింఛను సొమ్మును సచివాలయ సిబ్బంది శనివారం ఉదయం 6.30 గంటల నుంచి నేరుగా ఇంటి వద్దే అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఆగస్టు నెలకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో కొత్తగా 221 స్పౌజ్ పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు.తొలి రోజే 100 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయ్యేలా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లాలో అత్యధికంగా కాకినాడ అర్బన్‌లో 28,674 మంది లబ్ధిదారులకు రూ.12.60 కోట్లు, కాకినాడ రూరల్‌లో 17,961 మందికి రూ.7.82 కోట్లు, తొండంగిలో 12,158 మందికి రూ.5.39 కోట్లు, తుని మండలంలో 11,993 మందికి రూ.5.31 కోట్లు, జగ్గంపేటలో 11,775 మందికి రూ.5.26 కోట్ల పింఛను సొమ్ము పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

# వ్యవసాయ రుణాల మాఫీ పథకాన్ని రాష్ట్ర రైతులందరికీ వర్తింపచేయాలి

## ● అమరావతి రైతులకే రుణమాఫీ అనడం మంచిది పద్ధతి కాదు: మాజీ ఎంపీ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె మన జనప్రగతి జులై 30:** -వ్యవసాయ రుణాల మాఫీ పథకాన్ని కేవలం అమరావతి రైతులకు మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరికీ వర్తింపజేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వేంపల్లి లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల పరిస్థితి చాలా దుర్భరంగా ఉందని,వ్యవసాయం గిట్టుబాటు కాక వ్యవసాయం దండగ అనే పరిస్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పంట పండించడం ఒక ఎత్తు అయితే దాన్ని మార్కెటింగ్ చేసుకోవడం, అమ్ముకోవడం మరొక ఎత్తు అయిందన్నారు . ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాలు తెరవకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉలుకు పలుకు లేకుండా ఉన్నారన్నారు . పంటల బీమా అమలు కావడం లేదని,పంట నష్టపరిహారం సకాలంలో అందడం లేదన్నారు . సున్నా వడ్డీ పథకానికి సున్నం పెట్టడం జరిగిందని,పావలా వడ్డీ పథకానికి పాడె కట్టారన్నారు .డ్రిప్ ఇరిగేషన్ అంతంత మాత్రమేనని, లేని పోని ఆశలు పెట్టి సకాలంలో రైతులకు ఎరువులు అందడం లేదన్నారు . పొలాల్లో ఉండాల్సిన రైతులు ఎరువుల అంగళ్ళ చుట్టూ, రైతు సేవా కేంద్రాల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారన్నారు . ఎరువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని .ఈ ఆరు నెలల కాలంలోనే ఒక్కొక్క 50 కేజీల బస్తా మీద 500 రూపాయల నుంచి 800 రూపాయల వరకు ధర పెరిగిందన్నారు .రైతులు ట్రాక్టర్లకు వాడే డీజిల్ ధర పెరిగిందని,ఈ పరిణామాల కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు .ఆ ఊబి రైతులు బయటకు రాలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు . రైతుల ఆత్మహత్యల్లో జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో ఉండడం శోచనీయమన్నారు.ఈ నేపథ్యంలో వ్యవసాయ రుణాల మాఫీ ఒక్కటే రైతలను ఆదుకుంటుందన్నారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువ కుమారెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయరెడ్డి, వేముల మండల శాఖ అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్, రాఘవయ్య,బుల్లెట్ రాజా, ఐచర్ రమణ, చిన్న కోట్ల నాగరాజు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా నారా భువనేశ్వరి కలిసిన మండల మైనార్టీ నాయకులు జమీర్ అక్బర్ బాషా



**ఓబులవారిపల్లి మన జనప్రగతి జూలై 30:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి ని. గురువారం కుప్పం లో తమ నివాసంలో ఓబులవారిపల్లి మండలం మైనార్టీ సీనియర్ నాయకులు జమీర్ అక్బర్ బాషా ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి వ్యక్తిగత సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రైల్వే కోడూరు లో ఉన్న ప్రజా సమస్యలు అలాగే మైనార్టీల అభివృద్ధి పెన్షన్లు తదితర విషయాలపై ఆమెకు వివరించి ఆ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు అన్నారు అన్నిటికి ఆమె స్పందించి సానుకూలంగా అన్ని సమస్యలు పరిష్కార మార్గాలు చూపుతామని హామీ ఇవ్వడంతో ఎంతో ఆనందంగా ఉందని మైనార్టీ నాయకులు అక్బర్ బాషా అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మానవ అక్రమ రవాణాపై విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి

## - ఏహెచ్‌టీయూ సీఐ ఈదురు బాషా




**కడప మన జనప్రగతి జూలై 30:-** ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ కడప జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.సుమారు 250 మంది విద్యార్థినులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఏహెచ్‌టీయూ సీఐ జి. ఈదురు బాషా మాట్లాడుతూ, ఉద్యోగాలు, ఉన్నత విద్య, వివాహాల పేరుతో వచ్చే తప్పుడు ప్రలోభాలకు యువతులు మోసపోవద్దని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.మహిళల భద్రత కోసం శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో 112 ఎమర్జెన్సీ సేవలు, 1930 సైబర్ హెల్ప్‌లైన్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎ. అబ్రహం సైబర్ నేరాలు, సోషల్ మీడియా మోసాలపై అవగాహన కల్పించారు.మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రొటెక్షన్ అధికారి జి. సునీత మహిళల హక్కులు, ప్రభుత్వ రక్షణ సేవలపై వివరించగా, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె. రెడ్డప్ప విద్యార్థినులు విద్యతో పాటు వ్యక్తిగత భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏహెచ్‌టీయూ, శక్తి టీమ్, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రజల్లో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని జిల్లా పోలీసు అధికారులు తెలిపారు.

# రాజంపేట రాజకీయ పరిణామాలపై జనసేన కోఆర్డినేటర్ శ్రీనివాసరాజుతో టీడీపీ నేతల భేటీ

**ఒంటిమిట్ట మన జనప్రగతి జూలై 30:** -జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎల్లటూరు శ్రీనివాసరాజును ఒంటిమిట్ట మండల టీడీపీ సీనియర్ నాయకులు గురువారం రాజంపేట పట్టణంలోని ఎల్లటూరు భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజంపేట పట్టణంలో నెలకొన్న రాజకీయ పరిణామాలు, నియోజకవర్గంలోని గ్రామాల ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రజా సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న శ్రీనివాసరాజు సేవలను నాయకులు అభినందించారు. అలాగే కూటమి ధర్మాన్ని పాటిస్తూ ప్రజా ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, మామిళ్ల ఈశ్వరయ్య, డాక్టర్ శివకుమార్, నంది ప్రభాకర్ రాజు, బోడుగల చంద్రబాబు, కొత్తపల్లి మురళీమోహన్, యువ నాయకుడు వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవం

## ● వేలాదిమంది భక్తుల సందడి..విద్యుత్ కాంతులు,పూల అలంకరణల మధ్య శోభాయాత్ర ఘనం



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 30:** -సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవం రెండు రోజులపాటు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధ, గురువారాల్లో జరిగిన జాతర ఉత్సవాలకు పరిసర ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హారతులు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించగా, పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, స్థానిక నాయకులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. గురువారం సాయంత్రం నిర్వహించిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారి శోభాయాత్ర జాతర మహోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యుత్ కాంతుల వెలుగుల్లో, రంగురంగుల పూల అలంకరణలతో సుందరంగా ముస్తాబైన అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ వీధుల గుండా ఊరేగించగా, వేలాది మంది భక్తులు భక్తి పారవశ్యంతో పాల్గొన్నారు. శోభాయాత్ర సందర్భంగా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సేవకులు ఏర్పాట్లు చేశారు. రెండు రోజులపాటు కొనసాగిన ఈ జాతర మహోత్సవం భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహం, సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిసింది.

శీతల గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న కూటమి ప్రముఖులు

# పార్వతీపురం జాతరలో ప్రత్యేక పూజలు.. ఘన స్వాగతం..

## - దేరంగుల శ్రీకాంత్ ఆహ్వానంతో విందు భోజనంలో పాల్గొన్న నాయకులు



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 30:** -మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవాలు గురువారం భక్తుల సందడితో వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా కూటమికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. జాతరలో భాగంగా టీడీపీ జోనల్ ఇన్‌చార్జి రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి, రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ, టీడీపీ రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్ రాజు ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి జాతర ఏర్పాట్లపై ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు. తదనంతరం సిద్ధవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీలేఖ భర్త, జనసేన యువ నాయకుడు దేరంగుల శ్రీకాంత్ ఆహ్వానం మేరకు కూటమి నాయకులు అతికారి కృష్ణ, చమర్తి జగన్మోహన్ రాజు విందు భోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలతో వారు ఆత్మీయంగా ముచ్చటించారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన నాయకులకు ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులు సంప్రదాయ తప్పెట్ల నృత్యాలు, బాణసంచా పేలుళ్ల నడుమ ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. జాతర ప్రాంగణంలో భక్తుల రద్దీ నెలకొనగా, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# వేంపల్లి, చక్రాయపేట పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**కడప, మన జనప్రగతి జూలై 30 :-** వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ గురువారం పులివెందుల పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలోని వేంపల్లి, చక్రాయపేట పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్లలోని రికార్డులు, పరిసరాలను పరిశీలించిన ఎస్పీ, పాత నేరస్థులు, అనుమానితుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు.సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, విధుల నిర్వహణపై సమీక్ష నిర్వహించి మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. వృత్తిపరమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ల విధులపై కూడా ఆరా తీసి పలు సూచనలు చేశారు.ఎన్‌హెచ్-440 జాతీయ రహదారి నిర్మాణ పనుల నేపథ్యంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని వేంపల్లి సీఐ నరసింహులను ఆదేశించారు. అలాగే విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని, గ్రామాల్లో నైట్ హాల్ట్ నిర్వహించాలని సూచించారు.మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, దొంగతనాల నివారణకు డే, నైట్ బీట్‌లను పెంచాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని కూడా సూచించారు .తనిఖీల సమయంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్. సుధాకర్, పులివెందుల డీఎస్పీ బి. మురళి, వేంపల్లి సీఐ నరసింహులు, ఆర్కే వ్యాలీ సీఐ శంకర్ రెడ్డి, చక్రాయపేట ఎస్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# డ్రైవర్ హత్య కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్.. 14 రోజుల రిమాండ్

**కడప,మన జనప్రగతి జూలై 30 :-** కడప జిల్లా రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఏడాది జూన్ 10న జరిగిన కారు డ్రైవర్ వంశీ హత్య కేసులో ప్రధాన నిందితుడు చింతా రామసుబ్బారెడ్డి (60)ను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి ఒక పిడిబాకు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది.పోలీసుల వివరాల ప్రకారం, రామసుబ్బారెడ్డికి తన భార్య మధురవాణి, డ్రైవర్ వంశీ మధ్య అక్రమ సంబంధం ఉందనే అనుమానం ఉండేది. ఈ నేపథ్యంలో వంశీని హత్య చేయాలని పథకం రచించిన నిందితుడు, అతడిని సింగపూర్ టౌన్‌షిప్‌లోని ఓ ఇంటికి తీసుకెళ్లి కత్తులతో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని ఒంటిమిట్ట మండలం సాలాబాదు రోడ్డులో సోమశిల జలాశయం సమీపంలోని కొండ ప్రాంతంలో పడేసినట్లు వెల్లడించారు.ఈ కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసిన రిమ్స్ పోలీస్ స్టేషన్ సీఐ రాజగోపాల్, ఎస్ఐ లక్ష్మీనారాయణతో పాటు సిబ్బంది ప్రసాద్, నాగరాజు తదితరులను జిల్లా ఎస్పీ, కడప డీఎస్పీ అభినందించారు.



# భవాని నగర్‌లో డోర్ టు డోర్ తెలుగుదేశం

**తిరుపతి మన జనప్రగతి జులై 30:-** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో గురువారం 34వ డివిజన్ పరిధిలోని భవాని నగర్ యూనిట్ ఇంచార్జ్ సురేష్ కుమార్ డోర్ టు డోర్ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. కూతమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సింగంశెట్టి సుబ్బరామయ్య ప్రజలకు వివరించారు. రానున్న మూడేళ్లలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని చెప్పారు. బడుగు బలహీన వర్గాల ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుబ్బరామయ్య నేతృత్వంలో కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పార్టీ చేసిన అభివృద్ధి గురించి వివరించారు. భవాని నగర్ లో ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే దిశగా చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బూత్ కన్వీనర్ యశ్వంత్,సురేంద్ర రాజు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి: సీపీఐ రైతు సంఘం

**పులివెందుల,మన జనప్రగతి జూలై 30 :-** ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావం నెలకొన్న కడప జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించాలని సీపీఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతులతో కలిసి ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.పులివెందుల మండలంలోని బీడు భూములను పరిశీలించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ, వర్షాభావం కారణంగా ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నాయని, భూగర్భ జలాలు తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే కరువు అంచనా బృందాలను పంపించి సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.పులివెందుల ప్రాంతంలో అసంపూర్తిగా ఉన్న పిల్లకాలువల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, రాయలసీమ ఎత్తిపోతల పథకంతో పాటు పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే క్రాప్ ఇన్సూరెన్స్ పేరుతో రైతుల నుంచి అధిక ప్రీమియాలు వసూలు చేస్తున్న ప్రైవేట్ బీమా కంపెనీలపై నిఘా పెట్టాలని కోరారు.రైతులకు రుణాల రీషెడ్యూల్, రబీ సీజన్‌కు 90 శాతం రాయితీపై విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.సీపీఐ జిల్లా, రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పెనుకొండలో రూ.12 కోట్లతో ఐటీఐ కళాశాల

## - రూ.36 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి: మంత్రి సవిత






**పెనుకొండ,మన జనప్రగతి జూలై 30:-** పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి సాధ్యమవుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో కియా సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య రూ.12 కోట్లతో ఐటీఐ కళాశాల నిర్మాణానికి ఎంవోయూ కుదిరిందని మంత్రి తెలిపారు. రెండు ఎకరాల్లో నిర్మించనున్న ఈ కళాశాల వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి వస్తుందని, త్వరలో భూమిపూజ నిర్వహిస్తామని చెప్పారు. పెనుకొండ నియోజకవర్గంలో కియా, బెల్ సంస్థల సీఎస్ఆర్ నిధులతో రూ.36 కోట్ల విలువైన అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రి భవనాలు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, రోడ్లు, సీసీ డ్రైనేజీల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ కృషితో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని, దీంతో ఉపాధి, పెట్టుబడులు, గ్రామీణ అభివృద్ధికి ఊతం లభిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

# పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పునరుద్ధరించాం: మంత్రి నారా లోకేష్

### త్వరలో ఏపీ నుంచి విదేశాలకు స్వచ్ఛ ఇంధన ఎగుమతులు

### హోసూరులో రూ.5,750 కోట్ల టాటా ప్రాజెక్టుకు శంకుస్థాపన




**కర్నూలు బ్యూరో పత్తికొండ మన జనప్రగతి జూలై 30:**–గత ప్రభుత్వ చర్యలతో ఆంధ్రప్రదేశ్‌పై పెట్టుబడిదారుల విశ్వాసం దెబ్బతిందని, ప్రస్తుతం ప్రభుత్వ పాలన, వేగవంతమైన నిర్ణయాలతో మళ్లీ పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. పత్తికొండ సమీపంలోని హోసూరులో టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ ఆధ్వర్యంలో కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న 800 మెగావాట్ల హైబ్రిడ్ స్వచ్ఛ ఇంధన ప్రాజెక్టుకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. గత ఏడాదితో పోలిస్తే కేవలం ఏడాది కాలంలోనే రాష్ట్ర పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 400 శాతం పెరిగిందని తెలిపారు. **సమగ్ర స్వచ్ఛ ఇంధన విధానంతో ముందడుగు** సమగ్ర స్వచ్ఛ ఇంధన విధానం2024 ద్వారా 160 గిగావాట్ల ఇంధన సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని లోకేష్ చెప్పారు. సౌర విద్యుత్, బ్యాటరీలు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, విద్యుత్ నిల్వ వ్యవస్థలతో రాష్ట్రాన్ని స్వచ్ఛ ఇంధన ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. త్వరలో ఏపీ నుంచి విదేశాలకు స్వచ్ఛ ఇంధన ఎగుమతులు జరుగుతాయని పేర్కొన్నారు. **రూ.5,750 కోట్లతో 800 మెగావాట్ల ప్రాజెక్టు** పత్తికొండలో 400 మెగావాట్ల సౌర విద్యుత్, అనంతపురం జిల్లా కనేకల్లులో 400 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రూ.5,750 కోట్లతో 3,400 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఏర్పాటయ్యే ఈ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సుమారు 4,000 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. 1,100కు పైగా రైతు కుటుంబాలకు దాదాపు మూడు దశాబ్దాల పాటు స్థిరమైన కౌలు ఆదాయం అందుతుందని తెలిపారు. **పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు** ప్రభుత్వం "సింపుల్, స్పీడ్, స్టెబిలిటీ" విధానంతో పనిచేస్తోందని లోకేష్ అన్నారు. పెట్టుబడిదారులకు జాప్యం లేకుండా అనుమతులు, అవసరమైన సహకారం అందిస్తున్నామని తెలిపారు. శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందనే విశ్వాసాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. **పత్తికొండ యువశక్తి అద్భుతం..** వజ్రాలు లభించే నేలతో పాటు వజ్రాల వంటి యువత ఉన్న ప్రాంతం పత్తికొండ అని లోకేష్ కొనియాడారు. జొన్నగిరి బంగారు గని ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపుగా మారిందన్నారు. పత్తికొండ ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనని తెలిపారు. కర్నూలు జిల్లా అభివృద్ధిని ప్రత్యేక బాధ్యతగా తీసుకున్నామని, జిల్లాకు మరిన్ని పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. పరిశ్రమలను తీసుకురావడం ప్రభుత్వ బాధ్యత అయితే, కష్టపడి పనిచేసి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం యువత బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టాటా పవర్ సీఈఓ, ఎండీ ప్రవీర్ సిన్హా, టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ సీఈఓ, ఎండీ సంజయ్ బంగా, సుజ్లాన్ వైస్ చైర్మన్ గిరీష్ తంతి, భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కేఈ శ్యామ్‌కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఉత్తరాంధ్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజిన్: మంత్రి కందుల దుర్గేష్



**భోగాపురం మన జనప్రగతి జూలై 30 :–** ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం గ్రోత్ ఇంజిన్‌గా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాట్లను బుధవారం ఆయన సహచర మంత్రులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టులో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కళాకృతులు, బొబ్బిలి వీణ, కూచిపూడి నృత్య భంగిమలు, ఏటికొప్పాక బొమ్మలు, తోలుబొమ్మలాట చిత్రాలు, కలంకారీ పెయింటింగ్స్‌ను మంత్రి పరిశీలించి ప్రశంసించారు. ఆధునిక సాంకేతికతతో పాటు తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా టెర్మినల్ భవనం రూపుదిద్దుకోవడం విశేషమన్నారు. ఎయిర్‌పోర్టులోని రన్‌వే, ఏరో బ్రిడ్జ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, టాక్సీవేలు, పార్కింగ్, డిజిటల్ చెక్–ఇన్, హైస్పీడ్ సెక్యూరిటీ స్కానింగ్ వంటి ఆధునిక సౌకర్యాలను పరిశీలించిన మంత్రి, ఇవి ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి అనుభూతిని అందిస్తాయని చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ద్వారా ఉత్తరాంధ్రలో పారిశ్రామిక, పర్యాటక రంగాలకు కొత్త ఊపు వస్తుందని, పెట్టుబడులు పెరిగి ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని మంత్రి తెలిపారు. విశాఖ రైల్వే జోన్‌తో పాటు ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనే ఆగస్టు 1 ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని, ఈ చారిత్రాత్మక వేడుకలో ప్రజలు భాగస్వాములు కావాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

# జేఎన్‌టీయూ పులివెందులలో విద్యార్థుల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,ఐపీస్
- మహిళల రక్షణ, సైబర్ భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు దిశానిర్దేశం






**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 30:** స్థానిక జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన మరియు సంబంధిత చట్టాలపై ప్రత్యేక అవగాహన సదస్సు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) షెల్కే నచికేత్ విశ్వనాథ్,ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ యువత తమ వ్యక్తిగత భద్రతతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న యాప్‌లు, పోలీసు సహాయ వ్యవస్థలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా 112 నంబర్లకు కాల్ చేస్తే తక్షణమే పోలీసు సహాయం అందుతుందని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వినియోగంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాల బారిన పడకుండా వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోకూడదని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ,చట్టాలను గౌరవిస్తూ విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. చదువుతో పాటు నైతిక విలువలు, మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డీఎస్పీ బి.మురళీ నాయక్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీరామ్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్,వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శేష మహేశ్వమ్మలతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీ టెట్‌కు కాకినాడ జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు

### 10,620 మంది అభ్యర్థులకు 5 పరీక్షా కేంద్రాలు: కలెక్టర్ హరేంధిర ప్రసాద్




**కాకినాడ మన జనప్రగతి జూలై 30:**–ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీ టెట్)ను జిల్లాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆగస్టు 5 నుంచి 21 వరకు జరిగే టెట్ పరీక్షల ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 10,620 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానుండగా, కంప్యూటర్ ఆధారిత పరీక్షల కోసం ఐదు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాకినాడ అచ్యుతాపురంలోని ఐయాన్ డిజిటల్ జోన్‌లో 4,300 మంది, రాయుడుపాలెం జంక్షన్‌లోని సాఫ్ట్ టెక్నాలజీస్‌లో 4,400 మంది, సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో 530 మంది, ఆదిత్య యూనివర్సిటీలో 540 మంది, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో 850 మంది పరీక్షలు రాయనున్నారని వెల్లడించారు. ప్రతిరోజూ రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి సెషన్ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రంలో నిరంతర విద్యుత్ సరఫరా, ప్రతి కంప్యూటర్‌కు యూపీఎస్, ప్రత్యామ్నాయంగా జనరేటర్ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమలు చేయడంతో పాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు పరీక్షల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని తెలిపారు. ప్రతి కేంద్రంలో ప్రథమ చికిత్స సదుపాయం, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని వైద్యశాఖకు, అభ్యర్థుల రాకపోకలకు అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఒరిజినల్ గుర్తింపు కార్డు వెంట తీసుకురావాలని తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల బరిలో పోలీసుల పటిష్ట ప్రణాళిక..

- వేంపల్లిలో శాంతిభద్రతలపై ఎస్పీ సమీక్ష
- గంజాయి బ్యాచ్‌లకు చెక్..ప్రత్యేక టెస్టింగ్ కిట్లతో గుర్తింపు: జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్




**వేంపల్లి మన జనప్రగతి జులై 30:–** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. గురువారం వేంపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, పులివెందుల డీఎస్పీ బుక్కే మురళి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ నాంపల్లి సుధాకర్, సీఐ నరసింహులు, ఎస్సై తిరుపాల్ నాయక్‌లతో శాంతిభద్రతల పరిస్థితిపై సమీక్షించారు. **ఎన్నికల నేపథ్యంలో గ్రామాలపై ప్రత్యేక నిఘా** ప్రతి గ్రామానికి పోలీసులను ఇన్‌చార్జిలుగా నియమించి అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ, చోరీల నియంత్రణ, సంఘ వ్యతిరేక కార్యకలాపాల అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. అవసరమైన చోట్ల డ్రోన్ కెమెరాలతో నిఘా కొనసాగిస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని, క్రైమ్ రేట్ 40 శాతం మేర తగ్గిందని ఎస్పీ తెలిపారు. గత ఏడాది 25 వేల ఎఫ్ఐఆర్‌లు నమోదవగా, ఈ ఏడాది ఆ సంఖ్య 12 వేలకు తగ్గిందన్నారు. **గంజాయి కట్టడికి ప్రత్యేక టెస్టింగ్ కిట్లు** గంజాయి సేవించే వారిని గుర్తించేందుకు పోలీస్ స్టేషన్లకు ప్రత్యేక యూరిన్ టెస్ట్ కిట్లు అందించామని ఎస్పీ తెలిపారు. ఈ కిట్ల ద్వారా రెండు సెకన్లలో గంజాయి సేవించిన వారిని గుర్తించవచ్చన్నారు. వేంపల్లిలో గంజాయి కేసులకు సంబంధించి ముగ్గురిపై కేసులు నమోదు చేశామని, మరికొందరిపై నిఘా కొనసాగుతోందన్నారు. భూములు, స్థలాల కొనుగోళ్లలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సబ్‌రిజిస్ట్రార్, రెవెన్యూ అధికారులను సంప్రదించి పత్రాలను పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని తెలిపారు. వేంపల్లిలో ట్రాఫిక్ సమస్య, జూదాల నిర్వహణ, నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలు తెరవడంపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న గ్రానైట్ లోడ్ లారీని రెండు రోజుల్లో తొలగించాలని పులివెందుల డీఎస్పీని ఆదేశించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### బిటెక్ రవి ఆదేశాలతో తక్షణమే

### ప్రజా సమస్యల కు పరిష్కారం.

### టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి



**వేంపల్లె మన జనప్రగతి జూలై 30:**–ప్రజా సమస్యలపై దృష్టి సారించి, పరిష్కారమే లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో భాగంగా ప్రజలు స్థానిక సమస్యలను నియోజకవర్గ ఇంచార్జ్ బిటెక్ రవి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన బిటెక్ రవి సమస్య పరిష్కారానికి అధికారులకు ఆదేశించారు. గురువారం సంబంధిత అధికారులు ఆ ప్రాంతంలో పర్యటించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు రామమునిరెడ్డి వెల్లడించారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, డిప్యూటీ ఎంపిడిఓ రమణయ్య, ఇఓ కవిత, పిఆర్ ఏఇ శ్రీనివాసులు, నాయకులు ఈశ్వరయ్య, మడకశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం పెదనాన్న మృతి

- నివాళులు వైయస్ అవినాష్ రెడ్డి, కుటుంబ సభ్యులు





**పులివెందుల టౌన్ మన జనప్రగతి జూలై 30:–** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెదనాన్న వైఎస్ ఆనంద్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు. కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూఆనంద్ రెడ్డి మృతి వైయస్ కుటుంబానికి తీరని లోటు అని, పెద్ద దిక్కు కోల్పోయామని అవినాష్ రెడ్డి అన్నారు. వైయస్ ప్రకాష్ రెడ్డి, వైయస్ ప్రతాప్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి , వైఎస్ కుటుంబ సభ్యులు, వైసీపీ నాయకులు నివాళులర్పించారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు వైయస్ కుటుంబ సభ్యుల సమాధుల వద్ద అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. **నేడు వైఎస్ జగన్ పులివెందులకు రాక** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందులకు వస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వైఎస్ జగన్ పెదనాన్న ఆనంద్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న ను.పాక్ శుక్రవారం బెంగళూరు నుంచి హెలికాప్టర్ ద్వారా పులివెందులకు చేరుకొని అంత్యక్రియలో పాల్గొంటారని కుటుంబ సభ్యులు తెలిపారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174